


నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 23 నవంబర్ 2023 : పేజీలు 12

## వంగిమల రైతులకు న్యాయం చేస్తాం

**- హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం సేకరించే భూములకు చట్ట పరిధిలో న్యాయమైన ధరను చెల్లిస్తాం**

**- ప్రాజెక్ట్ ఏర్పాటుకు రైతులు సహకరించాలి**

**- కలెక్టర్ గిరీష పిఎస్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో వీరబల్లి ఆఫ్ స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం సేకరిస్తున్న భూములకు చట్టపరిధిలో న్యాయమైన ధరను చెల్లించడం జరుగుతుందని వంగిమల గ్రామ రైతులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. బుధవారం వీరబల్లి ఆఫ్ - స్ట్రీమ్ క్లోజ్డ్ లూప్ పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం రైతుల నుంచి తీసుకుంటున్న భూములకు సరైన ధర నిర్ణయించడంపై వీరబల్లి మండలం వంగిమల డి.రాచపల్లిలో కలెక్టర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడానికి ప్రభుత్వాలకు కృషి చేస్తాయి. ప్రభుత్వం చేసే మంచి పనులకు ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. ఈ ప్రాంతంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు వస్తోంది. ఇందుకు దాదాపు 616.56 ఎకరాలు అవసరం అవుతాయి. ఇందుకు గ్రామంలోని ప్రజలు రైతులందరూ సహకరించాలని కలెక్టర్ చెప్పారు. మొత్తం 616.56 ఎకరాలలో పట్టా మరియు డీకేటి భూమి 121.78 ఎకరాలు కాగా, మిగిలింది ప్రభుత్వ భూమి. అయితే చాలామందికి డీకేటి లేకపోయినా ప్రభుత్వ భూమిలో ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా రైతులు సాగు చేసుకుంటున్నారు. గత నెలలు సర్వే చేసి ఏ భూమిపై

మిగతా 2లో

## టేకులపాలెం స్కూల్లో బల్లిపడ్డ ఆహారం తిని
# 64 మంది విద్యార్థులకు అస్వస్థత

**-ఉపాధ్యాయులు పట్టించుకోక పోవడంతో తల్లిదండ్రులే ఆస్పత్రికి తరలించిన వైనం..**

**- ఆస్పత్రిలో డాక్టర్ల కొరతతో చిన్నారులకు అరకొర వైద్యం..**

**- ఆరు పదుల్లో పిల్లలు రావడంతో మంచానికి ఐదు నుంచి పదిమందిని కుక్కి వైద్యం చేసిన సిబ్బంది..**

**- ఆర్డీఓ, డిఎస్పీ, సీఐ, ఎంఈఓ లు చిన్నారులను దగ్గరుండి పర్యవేక్షించిన పరిస్థితి..**

**- సకాలంలో వైద్యం అందడంతో విద్యార్థులకు తప్పిన ప్రాణహాని..**

**- ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న పిల్లల తల్లిదండ్రులు, అధికారులు...**





**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లి మండలం, టేకులపాలెం ఎంపియూపీ స్కూల్లో బుధవారం మధ్యాహ్నం బల్లి పడ్డ ఆహారం తిని 64 మంది చిన్నా రులకు తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. స్కూల్లోనే పిల్లలు వాంతులు వీరేచనాలు చేసుకుంటున్న, ఉపాధ్యాయులు పట్టించుకోక పోవడంతో సమాచారం అందుకున్న ఆ పసిపిల్లల తల్లిదండ్రులే ప్రయివేట్ వాహనాల్లో జిల్లా ఆస్పత్రికి బాధిత చిన్నారులను తరలించారు. అదే సమయంలో ఆస్పత్రిలో డాక్టర్ల కొరతతో చిన్నారులకు అరకొరవైద్యం అందించడంతో పిల్లల తల్లిదండ్రులు ఆసుపత్రి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేసి మండిపడ్డారు.

మిగతా 2లో

## సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలి

**-మీడియా సమావేశంలో సజ్జలపై బత్యాల ధ్వజం**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సలహాదారులుగా ఉంటూ ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ సబ్జెక్టు తెలియకుండా సైబర్ క్రైమ్ కు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి లింకు పెట్టి మాట్లాడుతూ ప్రజలకు తప్పుడు సమాచారం అందించిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెంటనే రాజీనామా చేసి రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నాడు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బత్యాల మాట్లాడుతూ అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్షాలు ఎప్పుడు ఏం చేస్తున్నారు వారు ఎప్పుడు మేనిఫెస్టోలను ఏ సందర్భంగా విడుదల చేశారనే విషయాలను కూడా తెలుసుకోకుండా మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులపై మేనిఫెస్టో పై మాట్లాడటం దారుణం అన్నారు.తెలియకంటే తెలుసుకోవాలి కానీ ఇలా మాట్లాడితే ఊరికే ఉండమని హెచ్చరించారు. ఆరు నెలల క్రితం రాజమండ్రిలో జరిగిన మహానాడులో తమ పార్టీకి సంబంధించిన మినీ మేనిఫెస్టోను విడుదల చేసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేస్తామని వారికి రిజిస్ట్రేషన్ చేసి బాండు ఇస్తున్నామని చెప్పారు.ఇది తెలుసుకోకుండా ఇంటింటికి వెళ్లి ఆధార్ నెంబర్ అడుగుతున్నారు, ఓటీపీలు తీసుకుంటున్నారు అని అబద్ధపు మాటలు మాట్లాడటం అన్యాయం అన్నారు. ప్రస్తుతం గ్యాస్ తీసుకున్న ఆన్లైన్ లో కూరగాయలు కొన్న, ఎవరికైనా మనం ఫోన్ పే



మిగతా 2లో

## కాంగ్రెస్ హయాంలోనే
# పులివెందుల అభివృద్ధి

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

**- వైకాపా, టీడీపీ, జనసేన పార్టీలు బిజెపికి కట్టుబానిసలు**



**వేంపల్లె మేజర్ న్యూస్:** కాంగ్రెస్ హయాంలోనే పులివెందులంతా అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికలకు పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరిచే లక్ష్యంతో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో 90 శాతం అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలో జరిగాయన్నారు. సొమ్ముకొడిది-సోకోకడిది అన్నట్లు వైకాపా, టీడీపీ వైఖరిని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ప్రజలకు రక్షణ కరువైందని, మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి

మిగతా 2లో

## దువ్వూరు మండలంనకు చేరిన అయోధ్య నుంచి అక్షింతలు

### - మండలంలోని అన్ని కుటుంబాలకు అక్షింతలు పంపిణీ



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** అయోధ్యలో రామ మందిరం జనవరిలో ప్రారంభోత్సవం జరుగుతుందన్న అయోధ్య నుంచి దేశంలోని అన్ని గ్రామాలకు అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రమైన దువ్వూరుకు బుధవారము అక్షింతలు చేరుకున్నాయి విశ్వహిందూ పరిషత్ అక్షింతలు తెచ్చిన వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల విశ్వహిందూ పరిషత్ ప్రముఖ ఓబులేసు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన అన్ని గ్రామాలలోని ప్రజలతో సమావేశమై అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం గురించి ప్రజలకు వివరించి, అన్ని గ్రామాలలోని అన్ని కుటుంబాలకు అక్షింతలు పంపిణీ చేసే విధంగా సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆవుల ప్రసాద్, నరసయ్య, సుజాతమ్మ, రాములమ్మ, కోలాటం బృందం తదితరులు పాల్గొన్నారు.

## 600 మంది అయ్యప్పలకు బిక్ష



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు కడియాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాదాపు 600 మంది అయ్యప్ప స్వాములకు సొంత నిధులతో బిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమాలను స్వాములకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, లింగాల మండల ఇంచార్జ్ వైయస్ అభిషేక్ రెడ్డి చేతుల మీదగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఏటా ఇలా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. అంతకుముందు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పరమశివుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప , రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మాజీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ వెంకటసుబ్బయ్య, మహిధర్, యోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్వైజర్లు హిజాద్ ప్యారి, గౌరీ దేవి, అన్నారు. బుధవారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని కేజీబీవీ బాలికల పాఠశాలలో బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21సంవత్సరాలు పూర్తి అయిన వారు వివాహం చేసుకోవాలన్నారు. బాల్య వివాహాలు వద్దు...చదివే ముద్దు... అంటూ అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న బాలికలు, యువతులు, తక్షణ సాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112, 1098, 181, నెంబర్లను సంప్రదించాలని కోరారు. ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే సరిత, పాఠశాల ఇన్చార్జి యస్ఓ రేవతి, కేజీబీవీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు..

### -అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ తులసమ్మ

**కమలాపురం మేజర్ న్యూస్:**కమలాపురం గురుకుల కళాశాల విద్యార్థినులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచడంతో ప్రశంసా పత్రాలు పొందారని ఆ కళాశాల ప్రిన్సిపల్ జి తులసమ్మ పేర్కొన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలను బుధవారం ఆమె అభినందించారు. అండర్ 19లో ఎస్.జి.ఎఫ్ లో సీనియర్ ఇంటర్ విద్యార్థిని పి.స్పందనకు ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగిన పోటీలలో ప్రశంస పత్రాన్ని అందజేశారని తెలిపారు. మదనపల్లిలో జరిగిన బాస్కెట్బాల్ అండర్ 19లో పూజితకు నెట్ బాలులో రెడ్డి వైష్ణవి ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. అండర్ 17 లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కమలాపురం గురుకుల పాఠశాల విద్యార్థినిలు పాల్గొంటున్నట్లు ఆమె వివరించారు. క్రీడలలో మంచి ప్రతిభ చూపించే విధంగాతీర్చిదిద్దిన పీఈటీలను ఆమె ప్రశంసించారు.



## వంగిమల రైతులకు న్యాయం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**ఎవరున్నారని గుర్తించడం జరిగింది. కొంతమంది భూమిపై ఉన్నారు కానీ వారి వద్ద ఎలాంటి ఆధారం లేదు. మరి కొంతమంది అగ్రిమెంటు లేదు ఇతర డాక్యుమెంట్స్ కలిగి ఉన్న భూమిపై లేరు. ప్రాజెక్టుకు భూసేకరణలో భాగంగా చట్ట ప్రకారం ప్రభుత్వ రేటు, ప్రాజెక్ట్ ఏర్పాటు చేసే కంపెనీ ఎంత ఇవ్వగలుగుతారనే అంశంలో రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఏవైనా సందేహాలు సంశయాలు ఉంటే నిరంతరభ్యంగా తెలియజేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు మాట్లాడుతూ... ఇక్కడ అంతా నిరుపేద రైతులు. ప్రభుత్వం ఇచ్చిన భూమిని నమ్ముకొని వాటిని అభివృద్ధి చేసుకొని జీవనం సాగిస్తున్నాం. ప్రాజెక్టు పేర్కొన్న ప్రాంతంలో భూములు ఎంతో సారవంతమైనవి. చాలామంది అగ్రిమెంట్ చేసుకున్న వారు ఉన్నారని తెలిపారు. సరైన డాక్యుమెంట్లు ఉంటే వారికి పరిహారం ఇస్తాం. 2013 కన్సెంట్ అవార్డు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వగలుగుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ ప్రకారంగా గ్రామంలో ఎకరాకి ప్రాథమికంగా రూ.1,41,900 ఉందని... నిబంధనల మేరకు రూ.3,79,434 నిర్ధారణ అయిందన్నారు. అయితే రైతులందరి విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా తన పరిధిలో రూ. 7 లక్షల వరకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డీఓ రామకృష్ణారెడ్డి, తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ నాగులమ్మ, గ్రామంలోని నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**గూగుల్ పే ద్వారా పేమెంటు చేయాలన్న ఓటీపీలు వస్తున్నాయని ఇది సర్వ సాధారణమని చెప్పారు. అది కూడా తెలియని వ్యక్తిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించడం సిగ్గుచేటు అన్నారు.లిప్రభుత్వ సలహాదారుడు అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుడు దోవ పట్టిస్తే ఊరుకోమని చెప్పారు.లిఇప్పటికే మీ సలహాలతో రాష్ట్రాన్ని 11 లక్షల కోట్లు అప్పుల ఊబిలో పడేసారని పేర్కొన్నారు.దమ్ముంటే రాజంపేటకు రావాలని తాము కూడా ఆకులు వీధిలోనే బహిరంగ చర్చ పెడతామని అక్కడ మీరు నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ వారు రాజంపేటలో ఏదైనా తప్పు చేసి ఉంటే దమ్ముంటే సైబర్ కేసులు పెట్టాలని దుయ్యపట్టారు.లిఅనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులు నిలబడి సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు ఇచ్చారు., ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 64 మంది విద్యార్థులకు అస్వస్థత



**(మొదటి పేజీ తరువాయి)** ఆరు పదుల్లో పిల్లలు ఆస్పత్రికి ఒక్కసారిగా రావడంతో మంచానికి ఐదు నుంచి పది మందిని చిన్నారులను కుక్కి సిబ్బంది వైద్యం చేశారు. బల్లిపడ్డ ఆహారంతిని 64 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత అయిందని తెలుసుకున్న ఆర్డీఓ మురళి, డిఎస్పీ కేశప్ప, తాలూకా సీఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్, ఎంఈఓ రాజగోపాల్ వెంటనే జిల్లా ఆసుపత్రికి వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా చిన్నారులను దగ్గరుండి పర్యవేక్షించి పరిస్థితి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ వచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్య సిబ్బందిని మరికొంత మందిని ఆస్పత్రికి రప్పించి సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణహాని నుండి బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో పిల్లల తల్లిదండ్రులు, అధికారులుఊపిరిపించుకున్నారు. కాగా ఆస్పత్రిలో విద్యార్థులు ఒకవైపు వారి పిల్లల తల్లిదండ్రులు బంధువులు సిబ్బంది మరోవైపు సుమారు మూడు గంటల పాటు గందరగోళ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. బల్లి పడ్డ ఆహారం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురియ్యారని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు బీజేపీ, టిడిపి, వైసిపి, కాంగ్రెస్ నేతలు పిల్లల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికి ఆసుపత్రికి క్యూ కట్టారు. ఎటికేలకు ఎవరికి ఎలాంటి ప్రమాదము జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జరగరానిది ఏదైనా జరిగి ఉంటే అధికారులు భారీ మూల్యం చెల్లించు పోవాల్సి ఉండేది. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాధవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తప్పిదం వల్ల జరిగిందని, బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వంట ఏజెన్సీ ని రద్దు చేసి మరొకరికి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## పుష్పగిరిలో 26న పంచనది హారతి



**వల్లూరు మేజర్ న్యూస్:**పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో పంచ నది హారతి కార్తిక దీపోత్సవానికి ఆశ రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఎస్పీ బంగ్లా ఎదురుగా ఉన్న ఏపీ టూరిజం హరిత హొటల్ సమీపాన నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆశ రేఖ ఫౌండేషన్ చైర్ పర్సన్ నెమలిదిన్నె నాగవేణి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్పగిరి పుణ్యక్షేత్రంలో 26వ తేదీన ఆదివారం సాయంత్రం పంచ నది హారతి, గరుత్మంతుడు అమృత బిందువును విడిచిన పంచ నది పుష్పగిరి, శివ కేశవులు స్వయంభు పాదాలు మోపిన గిరి పుష్పగిరి పుణ్యక్షేత్రం అన్నారు, అస్తికలు పుష్పాలుగా మార్చిన పెన్నా నది పుష్పగిరి, ఆదిశంకరాచార్యులు స్వయంగా ప్రతిష్టించిన శ్రీ చక్రం కలిగిన పుణ్యక్షేత్రం ఘన చరిత్ర కలిగిన పుష్పగిరిలో పెన్నా నదికి కార్తిక దీపోత్సవం పూజలు జరుగునని భక్తులంతా పాల్గొనలని పేర్కొన్నారు, పుష్పగిరి లోని కార్తిక దీపోత్సవానికి రావాలనుకున్న భక్తులందరు 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలలోగ ఫోన్ చేసి 8897772024 మీ పేర్లను తెలిపి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలోనే పులివెందుల అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)** హత్యపై 5 ఏళ్లైనా దర్యాప్తు పూర్తి కాలేదన్నా రు. మద్యం, జూదం, బెట్టింగ్‌లు, అసాంఘిక శక్తుల అడ్డాగా మారిందని విమర్శించారు. అలాగే బిజెపి చేతిలో వైకాపా, టీడీపీ, జనసేనలు కీలు బొమ్మలని, కృష్ణా జలాల పున పంపిణీకి మోడీ ప్రభుత్వం గెజెట్ నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా రాష్ట్రం, రాయలసీమ థార్ ఎడారిగా మారుతుందన్నారు. అంతేకాకుండా గండికోట, పైడిపాళెం, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు నీరు రాక పులివెందుల నియోజకవర్గం ఎడారి అవుతుందన్నారు. అయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు బిజెపికి మద్దతు ఇవ్వడం శోచనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్అహ్మద్, పులివెందుల ఇంఛార్జి శ్రీనివాసులురెడ్డి, ఏఐసిసి సభ్యుడు ధృవ, సుబ్రమణ్యం, రామకృష్ణ, రామాంజనేయులు రెడ్డి, రమేష్, తిరుపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, మహేంద్ర, శ్రీకాంత్, మధుసూదనరెడ్డి, ఆరీఫుల్లా తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

**రామాపురం, మేజర్‌న్యూస్:**రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్, మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్ రెడ్డిలు అన్నారు. మండలంలోని బండ పల్లె గ్రామ సచివాలయం సమీపంలో జాతీయ రహదారి వద్ద బుధవారం జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఆధారంగా జగనన్న పాలనలో అందరికీ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన సంక్షేమ పథకాలను తెలిపే ప్రగతి బోర్డును, జెండాను వారు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్ల సహకారంతో రాయచోటి గతంతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధించిందని వారన్నారు ముందుగా జెండాను ఆవిష్కరించారు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలుపరచారన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి జెడ్పిటిసి మాసన వెంకటరమణ, అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివశంకర్, సర్పంచులు, రవిశంకర్ రెడ్డి, రామాంజనేయులు, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, వైసిపి నాయకులు, హౌసింగ్, ఎలక్ట్రిసిటీ ఏఈ లు సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఈఓపిఆర్డి ఉషారాణి సచివాలయ సిబ్బంది నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.



## మట్లి, తాటిగుంటపల్లిలో చీరల పంపిణీ



**వీరబల్లి మేజర్ న్యూస్:** వీరబల్లి మండల పరిధిలోని తాటిగుంటపల్లి హరిజనవాడ, గుట్ట తూర్పు హరిజనవాడ, గుట్ట పడమర హరిజనవాడ, మట్లి గంగాపురం లో టిడిపి నేత గంటా నరహరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరబల్లి టిడిపి నేత గుడె నాగార్జున నేతృత్వంలో బుధవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి మాజి ఇంచార్జ్ నాగముని రెడ్డి, స్థానికులు మోహన్,రాజబాబు, ఆనంద్, పూజారి రామక్రిష్ణ, సీనియర్ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్లు సారా స్వాధీనం ఇద్దరు అరెస్ట్



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పరిధిలోని పీలేరు మండలం బోయిపల్లి,రేగళ్లు పరిసర ప్రాంతాలలో బుధవారం దాడులు నిర్వహించినట్లుఎస్ ఇ బి సీఐ గురు ప్రసాద్ తెలిపారు. అందిన సమాచారం మేరకు సారా కలిగిన రాధిక అనే మహిళను, వెంకటరమణ లనుఅరెస్టు చేసి సారాను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు ఈ దాడులలో ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద , సుధాకర, బాలకృష్ణ, గంగా మహేశ్వరి పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి ఆలయంలో గణపతి హెూమం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**భక్తుల సుఖసంతోషాల కోసం గణపతి హెూమం ప్రారంభం చేశామని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో గణపతి హెూమం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం గణపతి హెూమం అత్యంత పవిత్రంగా, శాస్త్రోత్తంగా నిర్వహించబడుతుందన్నారు. భక్తులు రూ 2000 రూపాయలు కడితే సంవత్సరం మొత్తం ప్రతి బుధవారం గణపతి హెూమం వారి గోత్రనామాలతో నిర్వహించబడుతుందన్నారు. మొదటి బుధవారం ప్రారంభమైన ఈ హెూమానికి విశేష స్పందన లభించిందన్నారు. గణపతి హెూమం నిర్వహించడం వలన నర దిష్టి తొలగి వ్యాపార అభివృద్ధి, ఉద్యోగ ఉన్నతి, సంతాన ప్రాప్తి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆలయ అర్చకులు సంజీవ్ కుమార్ శర్మ పేర్కొన్నారు. గణపతి హెూమం ఒకటే కాకుండా శ్రీ సూక్తి, పురుష సూక్తి, విశ్వక్సేన ఆరాధన నిర్వహించబడునన్నారు దియ్యాల శ్రీనివాసులు (ప్రగతి) దంపతులు, కాకర్ల బాలుడు దంపతులు, పుల్లారెడ్డి దంపతులు మొదటి హెూమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తా గిరిప్రణీత్ రెడ్డి, బయన నాగేందర్ రెడ్డి, పెద్దిరెడ్డి నరసింహారెడ్డి భక్తాదులుపాల్గొన్నారు. హెూమం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే అంగన్వాడీలు బలోపేతం

**కలికిరి మేజర్ న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని సిడిపిఓ భారతి అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. బుధవారం ఐసిడిఎస్ వాల్మీకిపురం ప్రాజెక్ట్ ఇందిరమ్మ కాలనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. నాడు నేడు పేస్ టు అంగన్వాడి కేంద్రములు రిపేర్ వర్క్స్ మీద అంగన్వాడీ కార్యకర్తలు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడి లకు ప్రజల భాగస్వామ్యం, అంగన్వాడి అభివృద్ధి కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రీ ప్రైమరీ శిక్షణ మరియు వారికి పోషణ అందించడం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా నోడల్ ఆఫీసర్ నాగరాజు, టెక్నికల్ డిఆర్పి గోపి, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.



## దేశానికి ఆదర్శంగా వాలంటీర్ వ్యవస్థ

**సిద్ధవటం మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని జెడ్పీటీసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ నీలకంఠా రెడ్డిలు అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీలో ఆంధ్రప్రదేశ్ కి జగనే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం బుధవారం సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థను చూసి తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ వస్తే ఇలాంటి ప్రక్రియను కొనసాగించాలని ఆలోచనలో ఉన్నారన్నారు. తమిళనాడు లో స్టాలిన్ కూడా ఈ కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశం ఉన్నార న్నారు. వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అందులో భాగంగా వైఎస్ఆర్ కాపు నేస్తం, చేయూత, నేతన్న నేస్తం, అమ్మఒడి, వైయస్సార్ విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలను చేపట్టారన్నారు. సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య మాట్లాడుతూ ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్ ను నియమించి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అయ్యేటట్లు ఏర్పాటు చేశారన్నారు. మాధవరం -1 గ్రామ పంచాయతీలో 28 కోట్లకు పైగా 33 రకాల సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందాయన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేకుల రాజేశ్వరి రెడ్డి మాట్లాడుతూ



వాలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలో ఉండే లబ్ధిదారులకు అందుతున్న పథకాలను తెలియజేసి ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. హ్యాపీ కిడ్స్ పాఠశాల కరెస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏర్పాటు చేశారన్నారు. ఇటువంటి ఎన్నో మార్పులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, కెవి సుబ్బయ్య,టివి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, నారాయణరెడ్డి, వెంకట్, నాయబ్ రసూల్, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య, సుజాత, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి : వేంపల్లి ఎంపీపీ

**కలికిరి మేజర్ న్యూస్ :**ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో గంగయ్య యాదవ్ అధ్యక్షతన,ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రజలకొరకు చేపడుతున్నటువంటి ప్రభుత్వ పథకాలను ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి తెలియజేయాలని, వారికి విరివిగా తెలియజేసి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును గుర్తుచేసి రాబోవు ఎన్నికలలో వైసీపీకి మద్దతుగా అత్యంత మెజారిటీతో వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. గుట్టపాలెం సర్పంచి రెడ్డివారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రోడ్డు రవాణా శాఖ నిర్లక్ష్యం వలన రోడ్లు గుంతలమయమయ్యాయని సమావేశానికి కూడా రాకుండా నిర్లక్ష్య వైఖరిని పాటిస్తున్నారని తెలిపారు. అద్దే వారి పల్లి సర్పంచ్ గంగయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏకోపాధ్యాయ స్కూల్ లలో పిల్లలను మీటింగులు యాప్లు వలన సరిగ్గా పట్టించుకోవడంలేదని తెలుపగా, ఎంఈఓ వివరిస్తూ వారి స్థానంలో



లీవులు ఉన్నప్పుడు మరొక టీచర్ని నియమిస్తున్నామని ఇలాంటి ఘటన జరగకుండా చూసుకుంటామని తెలిపారు. ఎంపీపీ మండల అన్ని శాఖల అధికారులకు ప్రతి ఒక్క శాఖ వారు కూడా వారి శాఖకు సంబంధించిన ప్రజలు ఏదైనా సమస్య తెలిపితే నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయండి

**-మాజీ జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి**

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** కరువు నేపథ్యంలో రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో ఎమ్మెల్యే రాచమల్లు హామీ ఇవ్వాలని రాజుపాలెం మండలం మాజీ జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, గత 90 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా నేడు కరువు ఏర్పడిందని వివరించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన నీరు-చెట్టు పనుల బిల్లును ఇప్పటికి వైసిపి ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ప్రధాన కాలువలలో పూడికలు తీశారు తప్ప ఉప కాలువలలో పూడికలు తీయలేదని దీనివల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదని తెలిపారు. నాడు టిడిపి ప్రభుత్వ హయాంలో 15 చెక్ డ్యాములు కట్టగా వందల ఎకరాల భూమి సాగు చేసుకుంటున్నట్లు గుర్తు చేశారప. సచివాలయ సిబ్బంది ద్వారా ఈ క్రాప్ చేయాలంటే యాప్ సరిగా పనిచేయటం లేదని, దీని వలన పంట ఇన్సూరెన్స్ కోల్పోతున్నట్లు ఒక రైతుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పెట్టిన ఒక రూపాయి ఇన్సూరెన్స్ వలన లాభం కంటే నష్టం ఎక్కువ ఉందని వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రాజుపాలెం మండలాల రైతులు మాజీ సర్పంచ్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, వెలవలి సర్పంచ్ ప్రతాప్ రెడ్డి,నక్కల దీన్నే రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ

**చెన్నూరు మేజర్ న్యూస్:**మండలంలోని చెన్నూరు ఒకటవ వార్డులో ఉన్నఅంగన్వాడీ కేంద్రాన్నిఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అక్కడ ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం సమయానికి అందిస్తున్నారా లేదా అని అరా తీశారు. చిన్నారులకు గుడ్డు,పాలు అందిస్తున్నారా లేదా అని నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని నిర్వహకులను అడుగగా అంగన్వాడీ కేంద్రంలో వసతులు సరిగ్గా లేవని చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీదృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీపీ అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## లబ్ధిదారుల ఖాతాలో నేరుగా నిధులు జమా

### -ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలో మధ్యవర్తుల ప్రమేయం, అధికారుల చుట్టూ ప్రదక్షణలు లేకుండా, పారదర్శకంగా వైసీపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల నిధులు జమ అవుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ మూడవ వార్డులోని మూడవ సచివాలయ పరిధి నందు ఆ వార్డు ఇన్చార్జి కృష్ణార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ సచివాలయ పరిధిలోని లబ్ధిదారుల ఖాతాలో దాదాపు 24 కోట్ల 9 లక్షల 97 వేల తొమ్మిది వందల నలభై మూడు రూపాయలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సాయికుటీర్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన వైసీపీ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు,కోనేటి సునంద, వార్డు ఇంచార్జ్ శ్రీకృష్ణార్జున రెడ్డి పలువురు వైసిపి నాయకులు, మహిళలు, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, వరి కోటి ఓబుల్ రెడ్డి, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాలకు అంతక్రియలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని సంజీవ్ నగర్ కు చెందిన కొమ్మా చెంద్రయుడు(68) అనే వృద్ధుడు అనారోగ్యంతో మరణించగా అంత్యక్రియలు చేయడానికి ఎవరు రాకపోవడంతో 7వ వార్డు కౌన్సిలర్ ప్రకాశ్ ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం మధ్యాహ్నం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు వెంకట సుబ్బయ్య అనే అనాథ వృద్ధుడు అనారోగ్యం చేత చనిపోగా హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వెంటనే స్పందించి అన్ని తామై ఇరువురి అనాథ మృతదేహాలకు హిందూ సంప్రదాయ ప్రకారంగా అంత్యక్రయలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, సుబహన్, డి.శ్రీరామ్, సాయి, అహమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రము అందుకున్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయురాలు



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎకనామిక్స్ పిజిటి జే వీణ మాధురి కి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల అనంతపురంలో 6 రోజులపాటు నూతనంగా నియమించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న పిజిటి ఉపాధ్యాయులకు ఎకనామిక్స్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎకనామిక్స్ లో ప్రతిభను కనపరిచి వీణా మాధురి రాష్ట్రస్థాయిలో కడప జిల్లా కీర్తిని చాటి %ూ్రా% విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ మధుసూధన్ రావు గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వీణ మాధురిని ఘనంగా సత్కరించడం జరిగింది . గతంలో వీణ మాధురి కడప వై వి యూనివర్సిటీ లోఎంఏ ఎకనామిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ఘనత కూడా ఉందని,పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేటపుడు "ఉమెన్ పార్లమెంట్" గురించి అపుడు కూడా రాష్ట్ర స్థాయి లో ప్రథమ బహుమతి అప్పటి విద్యా శాఖ మంత్రి ద్వారా పొంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను రాష్ట్ర స్థాయి లో పేరు నిలబెట్టింది నిర్వాహకులు తెలిపారు. తనకు జరిగిన గొప్ప సత్కారం నేనెప్పుడూ ఊహించలేనిదని అది దేవుని దయవల్ల పొందానని, బాధ్యత పెరిగిందని తెలిపారు .నిర్వహకులకు నా తోటి ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కవలకుంట్లలో ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకుకావాలి కార్యక్రమం పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మరియు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సీఎం భాష చెన్ను రాజశేఖర్ రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులోకి ఆరోగ్య కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు . కవలకుంట్ల గ్రామపంచాయతీకి ప్రభుత్వ నిధులు 16 కోట్ల 23 లక్షల రూపాయలను వివిధ రకాల స్కీముల ద్వారా అందించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవలకుంట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ వీరయ్య ఎంపీడీవో పద్మనాభరావు చిత్త గిరి ప్రణీత్ రెడ్డి భూతప్ప వైసిపి కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు అనంతరం ప్రచార సామాగ్రిని అందజేయడం జరిగింది.



## మాటల ప్రభుత్వం కాదు చెప్పింది చేసే ప్రభుత్వం : ఎమ్మెల్యే మేడా

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలోని పెద్దినేని కలవ గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలంటే (వైఏపీ నీడ్స్ జగన్) సుండుపల్లి మండల పెద్దినేని కాలువ గ్రామ బెరుపల్లి రఫిక్, మండల వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి హాజరైనారు. రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి గ్రామ సచివాలయం సంబంధించిన లబ్ధిదారులకు అందించినటువంటి సంక్షేమ పథకాల డస్ బోర్డ్ ను ఆవిష్కరించారు.అనంతరం బెస్తపల్లి నందు మన వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను సుండుపల్లి మండల, పెద్దినేని కాలువ వైఎస్సార్సీపి నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కుటుంబం అంటే మాట తప్పరు మడమ తిప్పరని, వైసీపీ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చెప్పింది చేసే ప్రభుత్వం అని, ఎందరో ముఖ్యమంత్రులు వచ్చి అతి చేస్తాం ఇది చేస్తామని చెప్పి పోయినాయి వారే గాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ మరియు పరోక్ష నగదు బదిలీ ద్వారా మొత్తంగా 32 కోట్లు రూపాయలను లబ్ధి చేకూర్చే విధంగా మన ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు.అలాగే మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి,పెద్దినేని కాలవ వైసీపీ నాయకులు రఫిక్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలంటే సంక్షేమ పథకాలు అందించిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి అని అలాంటి వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి అయితే ఎంతో మంది ప్రజలుకు మేలు జరుగుతుందని, పేద విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లో చదవాలని ఆలోచించిన వ్యక్తి, నాడు నేడు ప్రోగ్రాం కింద పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుండపల్లి మండల ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి , మండల జేసీఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, అగ్రి అడ్వైజరీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, ముదుకు బాబు రెడ్డి, చింటూ రెడ్డి, పాపన్న గారి పల్లి బాబు రెడ్డి,బలరామరాజు,కృష్ణమోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు వార్డు సభ్యులు, వైయస్సార్సీపి పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది వాలంటరీలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలతో అండగా జగనన్న పాలన ఉందని మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయక నగర్ రెండు సచివాలయం పరిధిలోని 2,3 వార్డులో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని, వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరించారు ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 95 శాతం అమలు చేశారని హామీ ఇవ్వని ఎన్నో పథకాలు ప్రజల కోసం చేశారన్నారు ఇంత గొప్ప పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ నే మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంద్రకళ కో- ఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణ రెడ్డి కౌన్సిలర్లు ఆలీ, భాస్కర్ మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ ,ఆర్వో గంగిరెడ్డి, దండే రవికుమార్ లతోపాటు పార్టీ నాయకులు వర్ర డేవిడ్ లతోపాటు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం..

**కలసపాడు మేజర్ న్యూస్ :**మండల కేంద్రమైన కలసపాడు లోని పోరుమామిళ్ల రోడ్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సాయంత్రం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ తెదేపా ఇన్చార్జి బొజ్జ రోశయ్య చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య లై బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బద్వేలు నాయకులు జోగ్గారిపల్లె రామచంద్రారెడ్డి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ రంగసముద్రం టిడిపి నాయకుడు నడిపి వెంకటసుబ్బయ్య బద్వేల్ తెదేపా నాయకుడు రాంబాబు పోరుమామిళ్ల అధ్యక్షుడు భైరవ ప్రసాద్ కాశి నాయన మండలం అధ్యక్షుడు వడ్డమాను రాజారెడ్డి బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు కలసపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు కల్లూరి దుగ్గిరెడ్డి బ్రాహ్మణ పల్లె శ్రీనివాసుల రెడ్డి ఎగువతములపల్లె నారాయణరెడ్డి శంఖవరం పట్టాభి రెడ్డి పందు నాగేంద్ర తెల్లవాడు టిడిపి నాయకులు కలసపాడు టిడిపి నాయకులు రామాపురం టిడిపి చెన్నుపల్లి టిడిపి నాయకులు అన్ని గ్రామ పంచాయతీల టిడిపి నాయకులు కార్యకర్తలు కలసపాడు తెదేపా మండల నాయకుడు వెంకటరామిరెడ్డి చెముడూరు నాగేశ్వరరావు ఈ ప్రారంభోత్సవానికి 13 పంచాయతీల తెదేపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కడప డీఎస్పీని కలిసిన రంగయ్య, గురుస్వామి

**కడప మేజర్ న్యూస్:**కడప డిఎస్పి షరీఫ్ ను మర్యాదపూర్వకంగా కడప జిల్లా నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెత్తూరు గురుస్వామి తమ సమస్యలు గురించి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లిళ్ల ఫంక్షన్లకు వాయిద్య కళాకారులు వాయించేటప్పుడు అలాగే రాత్రిపూట వచ్చేటప్పుడు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందుకు అనుగుణంగా వారిని పోలీసు అధికారుల తో ఇకమీదట సమస్యలు రాకుండా డి.ఎస్.పి షరీఫ్ చూస్తామని సానుకూలంగా స్పందించారు పోలీసులకు అధికారులకు నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## టీబి వ్యాధి గ్రస్తులకు న్యూట్రిషనల్ ఫుడ్ పంపిణీ

**కడప మేజర్ న్యూస్:**నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ లక్ష్మి నీరజ సహకారంతో బీద టీబీ వ్యాధి గ్రస్తు లకు న్యూట్రిషనల్ ఫుడ్ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్తులు మందుల తో పాటు మంచి పౌష్టికహారం తీసుకుంటే టీబి సులభంగా నయమౌతుందని రెండు వారల మించి దగ్గు, జ్వరం, ఆకలి తగ్గడము, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం పి హెచ్ ఎన్ మార్గరేటమ్మ, సూపర్ వైజర్ రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ, సిస్టర్ సుధా మాధురి, ఫార్మసిస్ట్ లక్ష్మి నీరజ, సి హెచ్ ఓ ఫరూక్, తౌఫిక్ పాల్గొన్నారు.



# పడకేసిన పారిశుద్ధ్యం మండలంలో విజృంభిస్తున్న జ్వరాలు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో 21 గ్రామపంచాయతీలు ఉన్నాయి వర్షాకాలం ప్రారంభం కావడం అనేక ప్రాంతాలలో నీరు నిలువ ఉండి విష జ్వరాలు వచ్చే ప్రమాదం పొంచి ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించి బ్లీచింగ్ చల్లించడంతోపాటు స్ప్రే చేయించడం చేయలసి ఉండాలి. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న కనీసం గ్రామపంచాయతీలలో శానిటేషన్ పైన కూడా దృష్టి పెట్టకపోవడం ప్రజా ఆరోగ్యానికి అధికారులు ప్రభుత్వం ఎంత వరకు ప్రాధాన్యత ఇస్తున్నాయి అనేది ప్రశ్నార్ధకంగా ఉందని మండల ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేశారు .అనేక గ్రామాలలో జ్వరాలు ఎక్కువ ఎస్తునందునచాలా మంది బయట ప్రాంతాలకు కూడా వెళ్లవలసి నా పరిస్థితి వస్తున్నది సాక్షాత్తు ప్రభుత్వ వైద్యశాల ముందు భాగము చెత్త చెదారంతో నిండిపోయి చుట్టుపక్కల ప్రాంతాలవాసులకు ఇబ్బందికరంగా ఉన్న అటు పంచాయతీ అధికారులు కానీ ఇటు వైద్య అధికారులు కానీ దానిపైన దృష్టి పెట్టక పోవడం పరిశుభ్రత పైన వారికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థమవుతుంది. సంబంధిత పంచాయితీ విస్తరణఅధికారిని వివరణ అడగగా గ్రామ పంచాయతీలలో శానిటేషన్ చేయించుకపోవడం వాస్తవమేనని వర్షాకాలంలో ఇలాంటి పనులు కచ్చితంగా చేయాలని వీటి పైన ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన తెలియజేశారు. కనీసం పరిశుభ్రతకు అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి వస్తున్నాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత పైన ప్రత్యేక దృష్టి పెడుతూ అనేక రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నది ఇటు రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రత పైన ప్రత్యేక దృష్టి ఉందా లేదా అనేది కూడా ప్రజలకు తెలియవలసి ఉంది ఏదిఏమైనప్పటికీగ్రామపంచాయతీలలో వర్షాకాలం ప్రారంభంలో వర్షాలు పడుతున్న సందర్భంలో కచ్చితంగాబ్లీచింగ్‌పౌడర్‌చల్లి స్ప్రే చేయించవలసిన బాధ్యత అటు అధికారుల పైన ఇటు సర్పంచుల పైనఉందనేదివాస్తవముదీనిపైన ఉన్నత అధికారులు దృష్టి పెట్టి అభివృద్ధి గురించి పక్కన పెడితే ఒకనీసం పరిశుభ్రత పైన అయినా వారి దృష్టి సారించాలనిచిట్వేలిమండల ప్రజలు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేస్తున్నారు ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రస్తుతంజ్వరంపీడితప్రాంతాలలో ప్రత్యేక క్యాంపులునిర్వహించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియ చేయడం ప్రజారోగ్యానికి ఉపయోగకరమని సమాజ సేవకులు విజ్ఞప్తి చేస్తున్నారు



## ఉచిత యూనాని వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ఉచిత యూనాని వైద్య శిబి రానికి అపూర్వ స్పందన లభించింది. బుధవారం ప్రభుత్వ యూనాని వైద్యశాల కోవరం గుట్టపల్లి ఆధ్వర్యంలో డాక్టర్ ముక్తీయార్ అహ్మద్ ప్రజలకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లా డుతూయూనాని వైద్యంద్వారాఆయారోగాలు నయం చేయవచ్చని చెప్పారు జలుబు, అలర్జీ, ఆస్తమా, గ్యాస్ట్రిక్‌సమస్యలకుపరీక్షలు చేసి మందులనుపంపిణీచేశామన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్‌వైద్యనాథ్, ఇషాక్ ఆలీ, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ముక్తీయార్ అహ్మద్

## జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం

– రాష్ట్ర ప్రజల అభ్యున్నతి సిఎం కృషి

– దివంగతనేత ఆశయ సాధనతో మెరుగైన పాలన



**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని.. ప్రస్తుతం అందుతున్న సుపరిపాలనే నిదర్శనమని జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, ఏపిఐఐసి డైరెక్టర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బక్కన్నగారిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా గడిచిన నాలు గున్నరేళ్లవైకాపాపాలన గురించి, అలాగే గత టిడిపి పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు.వారు మా ట్లాడుతూ దివంగతనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమాభివృద్ధికీ, అభ్యున్నతికి విశేష కృషి అందజేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తనయుడు సిఎం జగన్ వైఎస్సార్‌సీపీని స్థాపించి.. ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అందేలా మరింత కృషి చేస్తున్నార న్నారు. గాంధీజీ కలలు సాకారం దిశగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. మండలస్థాయి నుంచి గ్రామ స్థాయికి, ఆ గ్రామస్థాయి నుంచి ఇంటింటికీ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్ దేనన్నారు. గత టిడిపి ప్రభుత్వం అనేక హామీలను చెప్పి విస్మరించిందని, ఇంటికోద్యోగమంటూ..నమ్మించి మోసం చేసిందని గుర్తు చేశారు. వైకాపా తన మేనిఫెస్టోలో పొం దుపరిచిన ప్రతి హామీని అమలు చేసిందన్నారు. అలాగే చెప్పని అనేక హామీలను కూడా నెరవేర్చిన సిఎం జగన్ అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపి హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, సర్పంచ్ లు పద్మ నాభరెడ్డి, మల్లయ్య, మాజీ సర్పంచ్ నాగ సుబ్బయ్య, సచివాలయ కన్వీనర్ శ్రీనునాయక్, ఉద్యోగులు, వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి నోట ఇదే మాట- మళ్లీ ఏపీకి జగనే సీఎం

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేరవేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని.. అందుకే ప్రజలందరికీ నోట మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తోందని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న చెన్నారెడ్డి కాలనీ సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జేసి యస్ ఇం ఛార్జి పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళి,వైసీపీ నాయకులు సిద్దయ్య ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 27 కోట్ల రూపాయల కు సంబంధించిన బోర్డింగ్ ను,పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగురవేయడంజరిగింది, కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్‌లుషాహిద, కాంతమ్మ , కోడి రమణ ,రవి,డానియల్‌బాబు,పార్టీ నాయకులు రసూల్, ఏర్వా వెంకట్ సుబ్బయ్య, జయ చాగలేటి, ,బ్యాటరీ ప్రసాద్,ఆకుల సుభాష్, శ్రీరాములు, మస్తాన్, గంగిరెడ్డి,నాయుడు, ఉలిమెళ్ళ చంద్ర,రఘు,చలం ,సోమరామకృష్ణ రెడ్డి, భాష, వల్లి,కో అప్షన్ దాసరి చంద్రమౌళిసచివాలయంకన్వీనర్ లు సిద్దయ్య,నిరంజన్ రెడ్డి , సోమ అరుణ,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీ పెండింగ్ ఉన్నపనులు వేగవంతం చేయాలి

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలన కలెక్టర్ విజయరామరాజు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందులలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అన్నారు. బుధవారంపులివెందులలోని నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పాడావో ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డితో, సంబంధిత అధికారులతో కలిసి వివరాలు అడిగి తెలుసుకుని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 25 నాటికి జరుగుతున్న పనులన్నీ పూర్తి చేయాలని నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని గుత్తి దారులకు సూచిస్తూ సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఆర్డీవో వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ దేవిడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం


ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ముస్లిం మైనార్టీలు

**రాయచోటి, మేజర్ న్యూస్:** పట్టణంలోని మహబూబ్ కాలనీలో వున్న స్మశాన వాటికప్రహరీ గోడ నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.జిల్లా వైసిపి మైనార్టీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో కొంతమంది ముస్లిం మైనార్టీలు బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో కలిసి ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. జీనత్ మస్జీద్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా మహబూబ్ కాలనీ ప్రాంతంలో నివాసంఉంటున్న ముస్లింలందరికీ ఒకే ఒక స్మశాన వాటిక ఉందని గతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా స్మశాన వాటిక యొక్క ప్రహారీ గోడ కూలి పోవడంతో పవిత్రమైన స్మశాన వాటికలోకి మూగ జీవాలు ప్రవేశించి పవిత్రంగాఉండాల్సినస్మశానవాటిక లోని (ఖబర్) గోరీలను ధ్వంసం చేస్తున్నా యని, ప్రహరీగోడ నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ప్రహారీ గోడ నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయుటకు సహకరిస్తామని ఆయన హామీ ఇవ్వగా జీనత్ మసీద్‌కమిటీసభ్యులుసంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగనన్న చెబుదాం కార్యక్రమం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో బుధవారంఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన శిబిరంలో పాల్గొని పలు ప్రజా సమ స్యలు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారదిశగాప్రభుత్వవిప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు చర్చించారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఖాన్ , ఆర్డీవో రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, సీనియర్ నాయకుల ఓజి శ్రీనివాసులు రెడ్డి,ఎంపీపీ చిర్ల నాగమ్మ, సర్పంచ్ జైపాల్ రెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసయ్య,స్థానికఎంపీటీసీ,తాసిల్దార్ పుల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# అప్పయ్య రాజుపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**పుల్లంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం అప్పయ్య రాజు పేట గ్రామపంచాయతీ పరిధిలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా ఇంటింటికి తిరిగి గ్యారెంటీ పత్రాలు, అందజేసి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, యూనిటీ ఇన్చార్జ్సుండుఈశ్వరచంద్రప్రకాష్, భూత్ ఇంచార్జ్ గణపతి రాజు, రామకృష్ణ మరాజు,జాగువారిపల్లిసుధాకర్రెడ్డి,బాసినేనిమనోహర్,కాకర్ల ప్రభాకర్, నాగరాజుయాదవ్,రంగారెడ్డి,జనసేనపార్టీ నాయకులు వెంకట రమణ, మైనారిటీనాయకులుషేక్ రఫీ, షేక్ ఇమామ్ సాబ్, షేక్ సాదక్ వల్లి, తెలుగు మహిళలుసగినాల.వెంకటసుబ్బమ్మ,లగిడిలక్ష్మీనరసమ్మ, సిరిగుంట సుబ్బమ్మ, తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** గ్యాస్ కనెక్షన్లు లేని నిరుపేద మహిళలలు ప్రధాన మంత్రి ఉజ్వాల యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలినిరుపేద మహిళలకు ఉచితంగా ప్రధాన మంత్రి ఉజ్వాల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ లక్ష్మి ఏజెన్సీ వారిభారత్ గ్యాస్ మేనేజర్కి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగాబిజెపిఎస్సీమోర్చాస్టేట్మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క మహిళ కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడొద్దని భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు మొదటి విడతలో దాదాపు 10.50 కోట్ల ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారని రెండో విడతలో డెబ్బై ఐదు లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశారని ముఖ్యంగా యస్సీ ఎస్టీ బీసీ నిరుపేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓరుగంటి పెద్దులయ్య, సుధాకర్,ఎంఎస్పినాయకులుసుబ్బగాల్లనరసింహులు మహిళలు పాల్గొన్నారు




# 23 నుండి శ్రీగౌరిదేవి కార్తిక మహోత్సవాలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఈనెల 23 నుంచిశ్రీగౌరిదేవి కార్తిక మహోత్సవాలు నిర్వహించనున్నట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. స్థానిక శ్రీగౌరిదేవి ఆలయంలో ఈనెల 23వ తేదీన మొదలై 27 తేదీ వరకు వివిధ పూజాదికార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రతిఏటాకార్తీకమాసంలో ఈ మహోత్సవాలునిర్వహిస్తున్నామని,అలాగే భక్తులు,ప్రజలుఉత్సవాల్లో పాల్గొని విజయవంతంచేయాలని వారు పిలుపునిచ్చారు.

# క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువు మండలంలో కేజీబీవీ పాఠశాల స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు అనం తపురం జిల్లాలో 22 నుంచి 25 విద్యార్థులు ఫిబ్రవరి నెలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ - 19 టెన్నిస్ బాల్ క్రికెట్ పోటిల్లో విద్యార్థులు ప్రతిభ కనపరిచి అండర్ -19 ఆంధ్ర ప్రదేశ్ టెన్నిస్, క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి అర్ .డి ప్రసాద్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ బాషా తెలిపారు. ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు బాలికల విభాగంలో పి. రమ్య,టీ.వినిత, బి. స్ఫూర్తి, కె. సుశేఖ, బి. వైశాలి ఆదర్శ పాఠశాల నుండి బాలుర విభాగంలో షాకీర్, సద్దాం, బాలి కల విభాగంలో శాలిని ఎంపికైన విద్యార్థులు ఈ నెల 26 వ తేదిన జమ్మూ కాశ్మీర్ 20 వ జాతీయ స్థాయి పోటీలకు హాజరు అవుతున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ శిల్పా,పిఈటి ఎమ్. రేష్మా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, పిడి ముషయిద్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు వారిని అభినందించారు.



# ఘనంగా అయ్యప్ప మండల పూజ

## యాభైవేల 116 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న మల్లికార్జున రెడ్డి



**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని ఈ కొత్తపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి మండల పూజ ఘనంగా నిర్వహి ంచగా, లడ్డు వేలం పాటలో నలుపు రెడ్డిపల్లి మల్లికార్జున్ రెడ్డి 50 వేల 116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. బుధవారం ఈ కార్యక్ర మాల్లో భాగంగా ముందుగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనా మార్చన, ప్రత్యేక అలంకరణ, తదితర తాంత్రిక రాధన పూజ కార్యక్రమాలను అర్చకులు రుద్రా స్వామి, గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కొత్తపల్లి అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధారణ ధరించి 41 రోజు దీక్షను పాటిస్తూ, భక్తిశ్రద్ధలతో అయ్యప్ప నియమాలను పాటిస్తూ దీక్ష భునిన భక్తులు కలిసి అయ్యప్ప మండల పూజ కార్యక్రమాలనుభక్తితో శోభాయమానంగా మండల పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ పూజ కార్యక్రమాలకు పాల్గొన్న అయ్యప్ప స్వాములకు బిక్షకార్యక్రమాలను ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు అయ్య ప్పస్వాములు గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు





# ప్రజా సమస్యలు పట్టని.. పాలకులు, అధికారులు

## - ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



13వవార్డులో రోడ్డు దుస్థితిపై అసహనం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

**వేంపల్లె మేజర్న్యూస్:** స్థానిక ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని పాలకులు, అధికారులపై ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా మండిపడ్డారు. పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ కోసం రోడ్డు మధ్యన పగల గొట్టం ద్వారా ప్రజలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారు కావడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, వీధిలైట్లు రాత్రిపూట వెలగక అసౌకర్యానికి గురవుతున్నట్లు వివరించారు. విధుల్లోకి బియ్యం పంపిణీ వాహనాలు రాక నివాస గృహాల నుంచి దూరపు ప్రాంతాలకు వెళ్లి బియ్యాన్ని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్థానిక సమస్యలపై దృష్టి సారించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని వేంపల్లె పట్టణ ప్రజల నుంచి ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమ పాలకుడు జగన్మోహన్ రెడ్డి

## మళ్లీ జగనన్న ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పాదయాత్రలో ప్రజలు తెలిపిన కష్టాలకు అనుగుణంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని,మళ్లీ జగనన్న ఎందుకు సీఎం కావాలి కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. బుధవారం పులివెందుల మునిసి పాలిటీ పరిధిలో ఉన్న 26వ వార్డు శ్రీరామ టెంపుల్ సచివాలయం నందు " ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా పాల్గొన్న మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం ముందుగా వార్డ్ కౌన్సిలర్ ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి అనంతరం ఛైర్మెన్ డా.వరప్రసాద్ ,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్,చంద్రమౌళివైసీపీ నాయకులు లక్ష్మి ప్రసన్న, పద్మనాభ రెడ్డి ఆధ్వర్యం లో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా 28 కోట్ల 47 లక్షల 45 వేల 837 వేల రూపాయల మొత్తానికిసంబంధించిన బోర్డింగ్ ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎగుర వేయడంజరిగింది, కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ లు లక్ష్మి భార్గవి, గుల్జార్ బేగం, షాహిద, కాంతమ్మ ,కోడిరమణ,రవి,డానియల్బాబు, పార్టీ నాయకులుమస్తాన్రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బయ్య, జయ చాగలేటి, ,బ్యాటరీ ప్రసాద్,ఆకుల సుభాష్, గంగిరెడ్డి,నాయుడు,ఉలిమెళ్ళ చంద్ర,రఘు, చలం, సోమరామ కృష్ణ రెడ్డి, భాష, వల్లి,కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి సచివాలయం కన్వీనర్ లు సిద్దయ్య, నిరంజన్ రెడ్డి , సోమ అరుణ,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రేపు జరిగే బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

– టిడిపి రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈనెల 24వ తేదీ (శుక్రవారం) అనగా రేపు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో మిత్రపక్షం జనసేన,బీసీ కుల సంఘాల నాయకులు,మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ తెలిపారు.బుధవారం టిడిపి రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొర స్వామినాయుడు,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసిధర్ నాయుడు,నాయీ బ్రాహ్మణ సాధికారత నాయకులు ప్రభాకర్,బెస్తా సాధికారత నాయకులు ముంబాయి దుర్గ,శాలివాహన సాధికారత నాయకులు శ్రీరాములు,మీడియా కో–ఆర్డినేటర్ అంజి,అల్లంవల్లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌండ్ టేబుల్ సమా వేశానికి, జనసేన,బీజేపీ,సిపిఐ, సిపిఎం, బియాస్పీ, బీసీవై, కాంగ్రెస్,బిఎస్పీ,బాస్ తోపాటు అన్ని రాజ కీయ పార్టీలకు ఆహ్వానం పలికారు.వైసిపి ప్రభుత్వ బిసి ఓట్లతో గద్దెనెక్కి నేడు వారిపైనే దాడులు చేస్తూ అణగద్రొక్కుతున్నారని విమర్శించారు.టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు బిసిలకు పెద్దపీట వేసి కుల వృత్తుల వారికి తగిన విధంగా ప్రోత్సాహం కల్పించడం జరిగిందని వివరించారు. వైసిపి ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ నటిస్తూ పేరుకు మాత్రమే కార్పోరేషన్ల ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చడం జరిగిందని దుయ్యబట్టారు.టిడిపి అధికారంలోకి వస్తేనే బిసిలకు న్యాయం జరగడమే కాకుండా రాజకీయ పదవులు సాధ్యమౌతాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన బిసి కుల జనగణన పారదర్శకతతో చేయమని ప్రభుత్వ డిమాండ్‌చేస్తూబిసిసంఘాలు,బిసి పెద్దల సూచనలు పరిగణలోకి తీసుకునే విధంగా ఒత్తిడి తీసుకుని రావ డానికి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతోందని వివరించారు.బీసీ కులాల పెద్దలు అందరితో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించి అమూ ల్యమైన సలహాలు,సూచనలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే రౌండ్ టేబుల్ సమావేశానికి ఇదే ఆహ్వానంగా భావించి మేధావులు,కుల సంఘ నాయకులు,రాజకీయ పార్టీ నాయకులు,మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రగతిశీల సంఘాలు ,రైతులు,కార్మికులు కర్షకులు, యువత ఉద్యో గస్తులు, విశ్రాంత ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టిడిపి బీసీ విభాగం గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లాస్థాయి సాధికార కమిటీల సభ్యులు,రాష్ట్ర కమిటీ సభ్యులు,పెద్దఎత్తున హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా శ్రీఅయోధ్య రామ అక్షింతలు ఊరేగింపు...



అక్షింతలతో ఊరేగింపుగా వెళుతున్న శ్రీరామ భక్తులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువులో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నుండి శ్రీ అయోధ్య రామ మందిర్ నిర్మాణం భారత దేశంలోని రామ భక్తులచే నిర్మించి, జనవరి 22వ తేదీన ప్రారంభించే సమయంనకు దేశంలోని ప్రతికుటుంబంనకు శ్రీరాముని ఆశీస్సులు ఎప్పుడు మనకు ఉండాలని అయోధ్య నుండి 60 మంది పీఠాదిపతులచే హెూమం చేసి పంపబడిన అక్షింతలు పిటీఎం రోడ్డులో వెలసిన శ్రీ ఆంజనేయ దేవస్థానం వరకు భక్త బృందంచే, మంగళవాయిద్యాలతో, బాణసంచా పేల్చుతూ అంగరంగవైభవంగాఊరేగింపుగారామభక్తులువెళ్లారు.కార్యక్రమంలో శ్రీరాజన్మ భూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులు కరుణాకర్ ఆచారి, బాలయ్య స్వామి, శంకరప్ప, రెడ్డెప్పరెడ్డి, కె.వీరభద్ర,శ్రీనివాసులురెడ్డి,రెడ్డప్ప,మెడికల్ స్టోర్ రమణ, గణేష్,నరసింహారెడ్డి,మహిళలుమండలభజనబృందాలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో 19 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పేర్కొన్నారు.బుధవారం స్థానిక సొసైటీ కాలనీ నందు గల లయన్స్ కంటి ఆసుపత్రిలో 19 మందికి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించి,వారికి దృష్టి పరీక్షలు పూర్తి చేసిన అనంతరం వారిని వారి స్వస్థలాలకు పంపడం జరిగిందని చెప్పారు.అలాగే వారికి అవసరమైన చుక్కల మందును,అద్దాలను ఇవ్వడంతోపాటు వారు పాటించాల్సిన సూచనలు అందించి పంపడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా లయన్స్ క్లబ్ ద్వారా పేదలు,గ్రామీణ ప్రజలకు కంటి చూపు సమస్యలు లేకుండా చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులోతమసహకారంఅన్నివిధాలుగా అందిం చడం జరుగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో లయన్‌డాక్టర్‌నివేదితఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించిన ముస్లిం నాయకుడు జాఫర్ ఖాన్



**రామాపురం మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలోని శ్రీ హరిహర ఆలయంలో గత 20 రోజుల నుంచి దీక్షలు, పూజలు చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు బుధవారం నీలకంఠారావుపేట కు చెందిన సెల్ పాయింట్ యజమాని ముస్లిం నాయకుడు ఎస్ జాఫర్ ఖాన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత పవిత్రంగా నిత్యం భక్తి భావాలతో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం నాకెంతో సంతోషంగా ఉందని, అవకాశాన్ని స్వయంగా దేవుడే కల్పించినట్లు ఉందని ఈ జన్మకు నాకొక పుణ్య కార్యక్రమం అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాలతో ఉండాలని ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులు అందరిని హిందూ ముస్లిం తేడా లేకుండా మనం వారికి సేవలు అందించడంలో సహాయ సహకారాలు మన వంతుగా స్వాములకు చేయాలన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు 40 రోజులు పాటు అయ్యప్ప స్వామి పూజలుకీర్తనలుచేస్తూస్వామివారిని ప్రతినిత్యం పూజలు చేస్తూ ఉంటారన్నారు. హిందూ ముస్లిం మతాలలో అయ్యప్ప స్వామి దీక్ష చాలా గొప్పది అన్నారు.

# మన రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ కావాలి



జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ చైర్పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు జమ్మలమడుగు నగర పంచాయతీ పరిధిలోని నీళ్ల ట్యాంక్ వద్ద ఉన్న 13,14 వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్ జగన్‌కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గత నాలుగున్నరలుగా పేదల సంక్షేమానికి నిరంతరంకృషిచేస్తున్నారని కొని యాడారు. సంక్షేమపథకాలరూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదుద్యమా చేస్తూ ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని అన్నారు. టిడిపి జమానాలో ప్రజలకు ఏం చేశారు, ముఖ్య మంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తీరు ఇలా ఉందో ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించినబుక్‌లెట్ ను ప్రజలకు అందజేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ వేల్పుల శివమ్మ,11వ వార్డు కౌన్సిలర్ పొచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ సింగరయ్య,బీసీ నాయకులు బడిగించాల చంద్రమౌళి,వేణుయాదవ్,శంకర్, యూత్ నాయకులు ఆకుల బాబా, సింగం శివారెడ్డి, సచివాలయ కో కన్వీనర్ సంగీత సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మహిళలు

# డిసిసి అధ్యక్షుడిని కలిసిన ఇమ్రాన్



డీసీసీ అధ్యక్షుడిని సన్మానిస్తున్న దృశ్యం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ను శ్రీ సత్య సాయి జిల్లా, నియోజకవర్గ కేంద్రంమైన కదిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్ బుధవారం స్థానిక డిసిసి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలహారాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగాషేక్ అల్లాబకష్ మాట్లాడుతూ సన్మానాలు, సత్కారాలు ముఖ్యం కాదు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తూ కేంద్రంలోని బిజెపిని గద్దె దింపి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడాని కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి అల్లా బకష్,నజీర్ ఖాన్, నరేష్, ఎస్.యం.డి.రఫిక్, నూరుల్లా పాల్గొన్నారు.

# విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం

ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్:** పులివెందుల ప్రాంత అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిన ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. ఇటీవల ఆయన విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం అనిల్ కుమార్ రెడ్డికి ఐఏఎస్ స్థాయి పదోన్నతి కల్పించింది. ఈ నేపథ్యంలో స్థానిక ఓఎస్ డి కార్యాలయంలో బుధవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు అలాగే ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ల సంయుక్త ఆధ్వర్యంలో అనిల్ కుమార్ రెడ్డిని దుశ్శాలతో సత్కరించారు.ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ పులివెందుల పాడా ఓఎస్ డిగా అనిల్ కుమార్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేం దుకు చిత్తశుద్ధితో కృషి చేశార న్నారు. ముఖ్యంగా కరోనా వంటి విపత్కర సమయంలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కరోనా సమయంలో లాక్ డౌన్ విధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు వారి సహకారంతో చీని, అరటి రైతులకు అండగా ఉంటూ గిట్టుబాటు ధర కల్పించివారికిసహాయ సహకారాలు అందించడంలోఅనిల్‌కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. పులివెందుల టౌన్ మోడల్ లో భాగంగా చేపట్టినవివిధరకాల అభివృద్ధి పనుల పర్యవేక్షణలోనూవాటినిర్మాణంపూర్తయ్యేందుకు అనిల్ కుమార్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు అందరిసహకారంతోఅభివృద్ధి పనుల వేగవంతానికి కృషిచేసి, వృత్తిని దైవంగా భావించే అనిల్ కుమార్ రెడ్డికి ఐఏఎస్ పదోన్నతి రావడం పట్ల పులివెందులప్రాంత ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మున్ముందు అనిల్ కుమార్ రెడ్డికి మరిన్నిపదోన్నతులు లభించాలని ఆయన కోరారు. కార్యక్రమంలోఉచితఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి,మహేశ్వర్‌రెడ్డి,సుబ్బారెడ్డి, రామకృష్ణయ్య, సేవా సమితి పట్టణ అధ్యక్షుడు, రఫీ నేత్ర నిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమం

## -ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి




**కడప సిటీ మేజర్ న్యూస్:** చిరుధాన్యాల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఊటుకూరు ఏరువాక కృషి విజ్ఞాన కేంద్రంలో వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ యువత మహిళలు ఎలాంటి జీవనోపాధి లేని వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. నైపుణ్యం పెంచుకోవడమే కాకుండా నిరుద్యోగ యువతీ యువకులకు స్వాశక్తి మీద నిలబడి కుటుంబాన్ని పోషించుకునే విధంగా ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు, అనంతరం ఏరువాక కోఆర్డినేటర్ టి మురళీకృష్ణ మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలైన కొర్ర, రాగి, అంటూ కొరలు, సజ్జ జొన్న, ఊదర సామర్లు లాంటి పంటలు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందే విధంగా సన్న చిన్న కారు రైతులకు చాలా లాభసాటిగా చిరుధాన్యాలు పంటలు రైతుల పండించుకుని అధిక ఆదాయం పొందవచ్చు అన్నారు. పోషక విలువలు ఉన్న చిరుధాన్యాల పంటలకు ఇటీవల కాలంలో మంచి డిమాండ్ ఉండాలని రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. వారం రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమంలో చిరుధాన్యాల వంటలపై పండించే విధానం ప్రస్తుతం జనాభాకు అనుకూలంగా ఉండే చిరుధాన్యాలు సాగు పద్ధతులు వీటన్నిటిపై వారం రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో రైతులు ఆసక్తి కళా వారు పాల్గొనాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏరువాక డాట్ సెంటర్ సస్యరక్షణ శాస్త్రవేత్తలు పద్మలత, శిల్పకళ ప్రశాంతి, రైతులు సుదర్శన్, నాగజ్యోతి తో పాటు చిరుధాన్యాల ఉత్పత్తి దారుల యూనిట్ల పాల్గొన్నారు.

# రామాలయ, వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు ఎమ్మెల్యే భూమి పూజ



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం గుండ్లపల్లి గ్రామం హరిజన వాడపల్లి నందు శ్రీ రామాలయానికి , అలాగే కేతి రెడ్డి గారి పల్లినందు వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. శ్రీ రామాలయ గుడి నిర్మాణానికి, అలాగే కేతి రెడ్డి గారి పల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి సహకారంతో టీటీడీ వారి ఆధ్వర్యంలో పది లక్షల రూపాయలతో రామాలయ గుడిని, మరో 10 లక్షల రూపాయలతో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణాలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఆ దేవదేవుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు, శ్రీరాముల వారి ఆశీస్సులు సుండుపల్లి మండల ప్రజలను, గుండ్లపల్లి హరిజనవాడ ప్రజలకు,కేతిరెడ్డి గారి పల్లి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని పార్థించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, కన్వీనర్ ర్రామస్వామి రెడ్డి, అగ్రి అడ్వైజర్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, సింగల్ విండో చైర్మన్ లు బలరామరాజు,మధుసూదన్ రెడ్డి, ముడుకు బాబు రెడ్డి, పాపన్న గారి పల్లి బాబు రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, చింటూ రెడ్డి, క్రిష్ణరెడ్డి,వైసీపీ సర్పంచులు, కృష్ణమోహన్ రెడ్డి, గుండ్లపల్లి హరిజనవాడ ప్రజలు, కేతిరెడ్డి గారి పల్లి ప్రజలు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## సూర్య
## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి



# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్

**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# సంక్షేమంలో దేశంలోనే ఆదర్శం సి.ఎం.జగన్



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** అభివృద్ధి,సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన జగనన్న ను మరో మారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రాయచోటి ఎమ్మెల్యే గా శ్రీకాంత్ రెడ్డి నీ 2024 లో గెలిపించుకునేందుకు మనమందరం ముక్తకంఠంతో పనిచేయాలనీ అన్నమయ్య జిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం అనంతపురం గ్రామంలో నిర్వహించిన ఏ.పి.కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉప మండల అధ్యక్షుడు సమరసింహా రెడ్డి ,సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, కళ్యాణి ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ఎంపిపి సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. మేలు జరిగింటేనే నాకు ఓటు వేయండి అని అడిగే ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లా కేంద్రం చేసి, మన అందరికీ సుపరిపాలన అందిస్తున్న మహనీయుడనీ అన్నారు. మరొకసారి శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే 2024 లో మంత్రిగా మనకు మరింత సేవ చేసుకునే అవకాశం కల్పిస్తూ రాయచోటిని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షతో ప్రతి ఒక్కరం శ్రీకాంత్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఈడిగపల్లే లోని స్థానిక మూడు రోడ్ల కుడలిలో వైఎస్ఆర్సిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమసింహ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి,సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర రెడ్డి, జే.సి.ఎస్.మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజబాబు,మాజీ సర్పంచ్లు దుర్గయ్య, అన్నయ్య, సుబ్బారాయుడు,సొసైటీ డైరెక్టర్ రెడ్డేయ్య, వైఎస్సార్సీపీ నాయకులు వలంటియర్లు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# పేదలు బాగుపడాలంటే జగనే రావాలి : యువనేత నరేన్ రామంజుల రెడ్డి

**చెన్నూరు మేజర్ న్యూస్:** పేద వర్గాల ప్రజలు బాగుపడాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా అధికారం చేపట్టాలని సికే దీన్నే జడ్పిటిసి నరేన్ రామంజుల రెడ్డి అన్నారు. బలసింగాయపల్లి సచివాలయం పరిధిలో గ్రామ సర్పంచ్ పంగా ఈశ్వరయ్య, ఎంపీటీసీ రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నరేన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మొదటగా నరేన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువనేత నరేన్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల ఏళ్లలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు, నవరత్న పథకాలను దాదాపు 95 శాతం అమలు చేసిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమం అమలు కావాలంటే మళ్ళీ జగనే సీఎం కావాలని అందుకు అందరు వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బలసింగాయపల్లి పంచాయతీలో వైసీపీ అధికారం లోకి వచ్చిన నుంచి 2023 వరకూ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఆర్ వి ఎస్ ఆర్ ,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రఘురామి రెడ్డి,సర్పంచ్ ఈశ్వరయ్య,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మహిళా నాయకురాలు భాగ్యమ్మ,లేవాకు ఈశ్వర్ రెడ్డి, సౌరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్లు తుంగా చంద్రాయాదవ్ ,చంద్రారెడ్డి, నిత్యపూజయ్య, చంద్ర, అధికారులు, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు,వాలంటీర్లు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అండర్ ప్రాసెస్ ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యని తెలుసుకుంటున్న రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఎన్ హెచ్ 67 మైదుకూరు నుండి స్వరాయి పల్లి మీదుగా వెళ్లేకంభం కమలాపురం రోడ్డును, 15,16 గ్రామాల ప్రజలకు, రైతులకు, ఉండే విధంగా అండర్ ప్రాసెస్ ఏర్పాటు చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి .రమణ పేర్కొన్నారు. మూడు గంటల సమయంలో రైతులతో , గ్రామాల ప్రజలతో కలిసి సమస్య ఉన్న ప్రాంతంలో వర్క్ లో పాల్గొంటున్న వెహికల్ ఆపి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ విషయం తెలిసిన ఎన్ హెచ్ .కడప జిల్లా అధికారిరైతు నాయకుడు రమణాతో ఫోన్ ద్వారా చర్చించి రేపు ఉదయం 10 గంటల ప్రాంతంలో సమస్య ఉన్న ప్రాంతానికి హెచ్. జిల్లా అధికారి రహదారి ప్రధాన అధికారులు వచ్చి సమస్య పైన రైతు నాయకులు గ్రామాలప్రజలతోచర్చిస్తామని తెలియజేయడంతో నిరస ననునిలిపివేయ డంజరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఏవి రమణతో పాటు బి కొత్తపల్లి మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మిద్దె వెంకటరమణ స్వారాయిపల్లె,బి.కొత్తపల్లి పలు గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.





**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, జడ్పీ హైస్కూల్ విద్యాసంస్థలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సందీప్, మండల నాయకులు చారి, సుమన్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పరామర్శ



**మదనపల్లె,మేజర్ న్యూస్** : మదనపల్లె మండలం,టేకులపాలెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 64 మంది విద్యార్థులు అస్వ స్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థులను చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి చేరుకుని చిన్నారులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. పిల్లలకు ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్ల తెలియజేయడంతో తల్లిదండ్రులను ఊపిరిపీల్చుకున్నారు. సంద ర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లా డుతూ మధ్యాహ్నం భోజనం వండే సమయంలో జాగ్రత్తలు పాటించాల న్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవ హరించిన విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఘటనకు గల కారణలపై విద్య శాఖ అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యన్‌ఆర్ఐ కువైట్ టిడీపి జనసేన పార్టీల ఆధ్వర్యంలోచంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి పులివర్తి నాని జన్మదిన వేడుకలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇంచార్జి గౌరవ నీయులు పులివర్తి నాని జన్మ దిన వేడుకలు ఘనం గాయన్ ఆర్ ఐ టిడీపి సీనియర్ నాయకులు నరసిం హులు టిడీపి కార్యాలయం లో జరిగాయి. నిస్వార్థ రాజకీయ నాయకులు,కార్యకర్తలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉన్న నాయకుడు ,కార్యకర్త లకు ఏ కష్టం వచ్చినా తన కష్టం గా భావించి సమస్యను తన భుజాల పై వేసుకొని కార్యకర్తలకు భరోసా ను ఇస్తూ చంద్రగిరి ప్రజల లో మన్ననలు పొందుతున్న నాయకుడికి జన్మ దిన శుభాకాంక్షలు అంటూ పలువురు నేతలు తమ శుభాకాంక్షలు తెలిపారు అలాగే పరిటాల రవి ట్రస్ట్ సహకారంతో మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ జన్మదిన వేడుకలు. కువైట్ లో ఘనంగా జరి గాయి. స్థానిక పర్వానీయ లో జరిగిన ఈ వేడుక లకు హాజరు అయిన తెలుగుదేశం, జనసేన, యాదవ్ సంఘ నాయ కులు మాట్లాడుతూ యాద వుల ముద్దు బిడ్డ,టీటీడీ మాజీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మంచి మనిషి, ఎన్నో సహాయ కార్యక్రమాలు చేస్తూ సమాజానికి మనం ఎదో ఒక మంచి చేయాలి అనే లక్ష్యం తో రాజకీ యాలకు వచ్చి తెలుగుదేశం పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా ఒక సామాన్య కార్యకర్తలాపని చేసే వ్యక్తి ,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్న నాయకుడు,వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా విజయ ఢంకా మోగించి విజయం సాధిస్తారు. అన్నారు ఈ కార్యక్రమంలోయన్ ఆర్ ఐ టిడీపి ప్రధాన కార్యదర్శి మల్లిమరోతుప్రధాన కార్యదర్శి ,కోశాధికారి మోహన్ రాచూరి, జనసేన నాయకులు హరి రాయల్, అన్నమయ్యజిల్లాజనసేన సీనియర్ నాయ కులు జిలకర మురళిరాయల్ ,చంద్ర శేఖర్, రమేష్, టిడిపి సీనియర్ నాయకులు కోళ్ల నరసింహ నాయుడు, మలేపాటి సురేష్ నాయుడు, పర్వానీయ కోఆర్డినేటర్ కొలపనేని రమేష్ నాయుడు, ఆస్మా కోఆర్డినేటర్ ముస్తాక్‌ఖాన్,పరిటాల నరసింహ, గుం డయ్య, తుమ్మల రత్నం నాయుడు,బిసి అధ్యక్షులు శంకర్ యాదవ్,మల్లిశెట్టి రవి,పోలరాపు బాబు నాయుడు, చంద్ర,ప్రసాద్,బాలజి,నర్సారెడ్డి జనసేన పాల్గొన్నారు

## బీసీలకు పెద్దపీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే

– రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అనగాని రెడ్డెప్ప స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా పాలనలో బీసీలు తీవ్ర అన్యాయాన్ని గురయ్యారన్నారు. పేరుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అర్హులైన వారికి లోన్లు మంజూరు చేయక పోవడం,కనీసం చైర్మన్లు,డైరెక్టర్లకు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కపట ప్రేమను చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ బీసీలపై దాడులు జరుగుతుంటే నోరు మెదపకపోవడం బాధాకర మన్నారు. ఈ నాలుగన్నరేళ్ల కాలంలో అనేక మంది బీసీ నాయకులు,బీసీలపై దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బీసీలంతా ఏకతాటిపై నడిచి వచ్చే శాసనసభ ఎన్ని కల్లో వైకాపాకుబుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగాఈనెల 24వ తేదీ మదనపల్లి పట్టణంలో జరిగే బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** డిసెంబరు 10వ తేదీన విజయవాడలో జరగబోవు ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ మహాసభను విజయవంతం చేయాలని ఔట్సోర్సింగ్ అన్నమయ్యజిల్లాచైర్మన్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఏపీ మోడల్ స్కూల్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి శివ శంకర్ రెడ్డి కలిసి రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ ఉద్యో గులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందితో సమావేశమై వారు మాట్లాడారు. రెగ్యులర్ ఉద్యోగుల కంటే ఒక గంట అదనంగా పనిచేస్తు న్నప్పటికీ ప్రభు త్వం మాత్రం సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇంతవరకు పట్టించు కోలేదని ఔట్సోర్సి ంగ్ ఉద్యోగ సమ స్యల పరిష్కారం కోసం విజ య వాడలో మహాసభ ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు హాజరుకావా లన్నారు. ఈ సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి ప్రభుత్వానికి వివరిస్తా మని ఆయన తెలిపారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను జీతాలు పెంచి కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి భద్రత కల్పించాలని కోరుతామని వారు తెలిపారు. ఉద్యోగ సీనియారిటీ పరిగణలోనికితీసుకొనివార్షికఇంక్రిమెంటు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ రామ్మూర్తి నాయక్, జనరల్ సెక్రెటరీ నాగరాజు ,ట్రెజరీ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ పద్మనాభం, వెంకటరమణ,ఉమామహేశ్వరి ,హుస్సేన్ సాబ్, పేరయ్య, వసంతకుమారి, పెద్దక్క పాల్గొన్నారు.

## డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు 20 వేలు వితరణ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేటలో ఉన్న గ్రేసమ్మ అనే మహిళకు గత రెండు సంవత్సరాలుగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ఆయన అనుచరులు చేత 20 వేలు రూపాయలు నగదును అందజేశారు. రైల్వే కోడూరు వైస్ ఎం పి పి రామిరెడ్డి ధ్వజారెడ్డి లోకల్ లో లేనందున, ఆయన ఆదేశాల మేరకు, ఆయన అనుచర గణం అయిన కంచెర్ల రమణారెడ్డి, సర్పంచ్ గోపి, నాగేంద్ర, వేణు మాధవ్ ద్వారా గ్రేసమ్మ బందువులుకు నగదును అందించారు.



## జమ్మలమడుగు నుండి అరుణాచలం బస్సు యాత్ర

ఆర్టీసీ డిఎం ప్రవీణ్



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ప్రయాణికుల సౌకర్యార్థం జమ్మల మడుగు నుండి అరుణాచలం (తిరువణ్ణామలై) వెళు ్లటకు 26/11/23 వ తేది న ఉదయం 5.30 గంటలకు జమ్మలమడుగు నుండి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూపిం చుకోని 26.11.23 రాత్రి 8.00 గంటలకు అరుణాచలం చేరును. మరలా 27.11.23 రోజు ఉదయం 7.00 గంటలకు అరుణాచలం నుండి బయలుదేరి 27.10.23 సాయంత్రం 6.00 గంటలకు జమ్మలమడుగు చేరును. కావున ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటారు అని మనవి. రాను పోను టికెట్ ధర జమ్మలమడుగు నుండి 1438/- ప్రొద్దుటూరు నుండి 1342/-మైదుకూరు నుండి 1280/-సర్వీసు నంబరు - 98765ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యము కలదు. డిపో మేనేజర్, తెలిపారు ఈ సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటారని కోరుచున్నాము

# దొంగ ఆన్లైన్లోనూ తొలగించి పేదలకు భూములు పంచేవరకు పోరాటం ఆగదు



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోబాలిరెడ్డిపల్లి పంచాయతీలో ఉన్నటువంటి ఎస్సీ. ఎస్టీ వారికి భూముల ఇవ్వాలనిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం .ఆధ్వర్యంలో బుధవారం సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ,సిపిఎం ఓబులవారిపల్లి మండల కార్యదర్శి పెంచలయ్య, ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేసి అన్నమయ్య జిల్లా సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధు లుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ , జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శివరామకృష్ణదేవరా రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సిపిఎం అనుబంధ వ్యవసాయ కర్మక సంఘం జిల్లా అధ్యక్షులుఎం జయరామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ పేదలకు భూములు ఇవ్వమంటే పోలీసు యంత్రాంగాలతో మమ్ములను అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. అడ్డుకున్నంత మాత్రాన మా పోరాటాలు ఆగవు, ఇంకా పోరాటాలు ఉధృతం చేస్తామని ఉంటే భూమిలో ఉంటాం లేకపోతే జైల్లో ఉంటా మని అన్నారు.బాలిరెడ్డిపల్లి పంచాయతీ ఎస్సీ. ఎస్టీ వాళ్ళ అనుభవంలో ఉన్న భూమి ఎర్రగుంట కోట రెవెన్యూ సర్వే నెంబర్ 1155 లో 220ఎకరాలు భూమిని నీరుపేద అయినటువంటి వారికి పట్టాల మంజూరు చేయాలని గత 15 సంవత్సరముల నుండి సదురు భూమిని కనిపెట్టుకొని ఉన్న దళితులకు పట్టాలు మంజూరు చేయమని అంటే పోలీసులతో అరెస్టులు చేపిస్తారా అని అన్నారు. జిల్లా సబ్ కలెక్టర్ , రైల్వే కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు దళితులుపై జరుగుతున్న అక్రమాలను నిరోధిం చేందుకు కృషి చేయాలని కోరుతూ,ఇప్పటికైనా వెంటనే దొంగ ఆన్లైన్లోనూ రద్దు చేసి, లక్షల రూపాయలు దోచుకున్న తాసిల్దార్ రోశయ్య పై విచారణ జరిపి వారిని సస్పెండ్ చేసి వారిపై సట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.దొంగ ఆన్లైన్లోనూ చేయించుకుని బ్యాంకుల్లో లక్షల రూపాయలు లోన్ రూపంలో డబ్బులు బ్యాంకీలను మోసం చేసి దోచుకున్నటు వంటి భూకబ్జాదారులు రాజకీయ అండదండలతో దర్జాగా తిరుగుతున్నటువంటి అలాంటి దొంగలను వెంటనే రెవెన్యూ వారు చట్ట పరమైనచర్యలుతీసుకొని వారి పైన కేసులు పెట్టాలి, లేని పక్షంలో రాజంపేట ఆర్డీవో కార్యాల యాన్ని భారీ ఎత్తున ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోడిహెచ్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార్ల నాగేశ్వరరావు,మహిళా సమైక్య మండల కార్యదర్శి మడగలం రాజమ్మ, సిపిఐ నాయకులు తిరుపలయ్య,నరసింహులు, వెంకటరమణ, సిపిఎం నాయకులు శివరామరాజు, సిపిఎం నాయకులు వెంకటరమణ, బాలిరెడ్డిపల్లి దళితులు పాల్గొన్నారు.

# అనాథ శవానికి మానవత్వంతో అంత్యక్రియలు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం లో అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా లేతు షాపు వద్ద ఒక అనాధ వ్యక్తి అనారోగ్యంతో మరణిం చాడు. అక్కడ ఉన్న వాళ్లు మాకు తెలియజేయగా ,మేము పోలీస్ వారికి తెలియజేసి వారు విచారించగా ,అతనికి ఎవరూ లేరు అతని పేరు కుమార్ చెప్పగా, పోలీస్ వారి సహకారం తీసుకొని ఆ వ్యక్తికి దహన క్రియలు జరిపించిన, వైయస్సార్సీపి ఏపీ టూరిజం డైరెక్టర్ మండల నాగేంద్ర, సర్పంచ్ బుడిగి శివయ్య పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ బాబు ఎంపీటీసీమహేశ్వర్‌రెడ్డి ఆటో యూనియన్ లీడర్ శంకరయ్య , పోలీసులు, పంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వేంపల్లె మేజర్‌న్యూస్:** నేడు పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ జేఈ ఎస్.చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారంఉదయం8.30నుంచిమధ్యాహ్నం2 గంటల వరకు పులివెందుల రోడ్డులోని కొత్త కందుల కాంప్లెక్స్, బిజిఎస్ ఎలక్ట్రానిక్స్, రాయచోటి బైపాస్, ఎన్టీఆర్ సర్కిల్, ఆర్ఎన్ కాలనీ, ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపం, ఫైర్ స్టేషన్, ఏపి గురుకుల పాఠశాల తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.రోడ్ల విస్తరణ అభివృద్ధిలో భాగంగా మరమ్మతుల నైపథ్యంలో ఎల్ సీ తీసుకోవడం వల్ల విద్యుత్ నిలిపివేత జరుగుతుందని వివరించారు. అందుకు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మిట్స్ కళాశాలలో అధునాతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

– ముఖ్యఅతిథిగా కళాశాల అడ్వైజర్ బి.వి.కృష్ణరావు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగము వారు బుధవారం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆవిష్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల అడ్వైజర్ బి.వి.కృష్ణరావు చేతుల మీదుగా ల్యాబ్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ అత్యాధునిక టెక్నాలజీ అయిన ఇంటెల్ ఐ 7 ప్రాసెసర్,13 జనరేషన్,32 జి.బి రామ్,18 జి.బి గ్రాఫిక్స్ కార్డు,1 టిబి హార్డ్ డిస్క్ తో కూడిన 150 కంప్యూటర్ సిస్టంతో ల్యాబ్ ను ప్రారంభించినట్లు ఆయన అన్నారు.ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ రంగంలో దిన దినము ఎన్నో నూతన సాఫ్ట్ వేర్లు ఉద్భవిస్తున్నాయని,అవి వేగంగా కంప్యూటరులో రన్ అవడానికి మామూలు కంప్యూటర్లు పనికి రావని,ఈ నూతన టెక్నాలజీతో కూడినకంప్యూటర్లుఅవసరమని ఆయన అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విభాగాధి పతి డాక్టర్ గంగాదేవి, అధ్యా పకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడదనుంచి కాపాడండి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వీధి కుక్కల దాడులు, బెడదనుంచి కాపాడాలని స్థానిక పంచాయతీ ఈఓకు, ఎంపిటిసి ఖాన్, వక్ఫ్ బోర్డు సభ్యుడు ఖదీరుల్లా కోరారు. బుధవారం ఈఓ సుబ్బారెడ్డికి వినతిపత్రం సమర్పించి, విన్నవించారు.పంచాయతీ పరిధిలోని వైఎస్ మదీనపురంలో రోజు రోజుకు కుక్కల దాడులు ఎక్కువయ్యాయని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఈఓనుకోరారు.స్పందించిన ఈఓ గతంలో కుక్కలను దూరపు ప్రాంతాలకు తరలించామని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఈనెల 23న వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా లబ్ధి పంపిణీ

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్‌రెడ్డిచే ఈ నెల 23న వర్చువల్‌గా నాలుగో విడత వైయస్సార్ కళ్యాణ మస్తు, వైయస్సార్‌షాదీతోఫాలబ్ధిని పంపిణీ చేస్తారని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిడిజాకీర్‌హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న ఉదయం 10:30 గంటలకు రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలు లో ఉన్నతాధి కారుల ఆధ్వర్యంలోముఖ్యమంత్రిలబ్ధిని పంపిణీ చేసే వర్చువల్ కార్యక్రమం ప్రసా రం చేస్తారన్నారు.ఇందులోభాగంగాఅన్నమయ్యజిల్లాలోవైయస్సార్ కళ్యాణ మస్తు వైయస్సార్‌షాదితోఫాపథకంద్వారాఅర్హులైనలబ్ధిదారులతల్లులబ్యాంక్ అకౌం ట్‌కు ప్రోత్సాహకంజమఅవుతుందన్నారు.లబ్ధిదారులుఅందరుపాల్గొనిజయప్రదం చేయ వలసిందిగాజిల్లాసాంఘికసంక్షేమసాధికారత అధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు

# ప్రజల్లోకి దూసుకెళుతున్న సయ్యద్ ముక్రం చాన్

– ప్రజా అభిమానమే ఆయన కోట



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలోని అప్పారాజుపేట గ్రామంలోని సయ్యద్ ముక్రం చాన్ కుటుంబం 1978 సంవత్సరము నుండి అప్పటి జనత పార్టీతో రాజకీయం మొదలు అయి తరువాత కాంగ్రెస్ పార్టీలోవైయస్‌రాజశేఖర్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా తరువాతతెలుగుదేశం పార్టీ లో ముక్రం చాన్ పుల్లంపేట మండల ము లోఅనేక సార్లు ప్రజా ప్రతినిధిలుగా ఎన్నిక కావడం లోతమ కీలక పాత్ర పోషిం చారు ముస్లిం మైనార్టీ వర్గం నే కాకుండా అన్ని వర్గాల ప్రజలను అక్కట్టు కోవడం ప్రజలలో వీరి కుటుంబం అంటేగౌరవం వీరు ఏ పార్టీ వైపు ఉంటారోప్రజలు అటు వైపుఉంటారు పార్లమెంట్ స్థాయి లో మైనార్టీ నాయకులలో ఒక బలమైన వర్గం కలిగి ఉన్నారు అన్ని చెప్పవచ్చును ఈ విషయం తెలుసుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్ని కలలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి గా నిలపడం జరిగింది దాదాపు ఆ ఎన్ని కలలో 60వేలుపై చిలుకు ఓట్లు వచ్చాయి ప్రస్తుతం జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జి గా కొనసాగు తున్నారు జనసేన అధి ష్టానం వద్ద కూడ మంచి పేరు గల నాయకునిగా గుర్తింపు పొందారు. ప్రజల్లోకి దూసుకెకు తూ తన పని చేసుకుని పోతూ పార్టీని పటిష్టం చేశారు. పదవుల కోసం, బల ప్రదర్శన కోసం ఎప్పుడు ప్రాకులాడకుండా తనదైన శైలిలో పనిచేసుకుంటూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు,అయన ఆశయాలే శిరోధార్యం అంటూ ముందుకెళుతున్నారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాలోని రాజంపేటపార్లమెంట్ లో పార్టీని బలోపేతం చేసి జనసేన పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి బలోపేతం చేయడంలో సఫలీకృతుల య్యారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన పొత్తులో భాగంగా రాజంపేట పార్లమెంట్ జనసేనకి కేటాయించి నట్టు అయితే ముక్రం చాన్ గెలిచే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది అధిష్టానం కూడ మగ్గు చూపు తున్న ట్టు సమాచారంరాజంపేటపార్లమెంట్ లో జన సేనపార్టీ బలపడేందుకు సర్వశక్తులు ఒడ్డి పార్టీని కష్ట కాలం లో కూడ అంటిపెట్టుకొని ఉన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలేతమకి శిరోధార్యం అంటున్నారు. ముక్రం చాన్ కుల, మతాలకు తావివ్వకుండా తన పని తాను చేసుకుంటూ కాంగ్రెస్, బిజెపి, వైసిపి పార్టీలోని బలమైన కేడర్ ను జనసేన పార్టీలోనికి రప్పించడానికి సర్వం సిద్ధం చేశారు. యువత, జన సైనికులు, వీర మహిళలతో అందరినీ కలుపుకొని పోతూన్నారు ఇటీవల యువత ని చాలా మందిని జనసేన పార్టీ లో చేరే విధంగా ప్రోత్సహించారు రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తు న్నారు. ఎస్సీ, ఎస్సీ, టీ సీ, ముస్లిం మైనారిటీ లోనికీలకనేతలను,మత,కుల పెద్దలతో సంప్రదింపులు చేసి వారిని సహితం పార్టీ లోనికి ఆహ్వానిస్తున్నా రు.మిత్ర పక్షం అయినా తెలుగు దేశం పార్టీ నాయకులుతో ఐకమత్యం గా ఉంటూ అందరిని కలుపుకొనిముందుకుసాగుతున్నారు అయితే ఆయన సొంత సామాజిక వర్గం వారి కంటే కాపులు, కమ్మ, రెడ్ల సామాజిక వర్గాల నేతలే ఆయనకు అండగా నిలుస్తున్నారు. రాజంపేట పార్లమెంట్ చిత్తూరు జిల్లా సరిహద్దులో ఉండడంతో ఆ జిల్లా సంస్కృతి కూడా వ్యాప్తి చెందడంతో ముక్రం చాన్ ఆ సంస్కృతి కలిగిన నేతలతో సహితం సంప్రదింపులు చేసి ఒక తాటిపైకి తెచ్చుకుం టున్నారు. మొత్తం మీదసయ్యద్ ముక్రం చాన్ ప్రజల్లోనికి చొచ్చుకొని, వెళ్లి ఒక గుర్తింపు కలిగి న బలమైన నాయకుడు గా ప్రజల హృదయము లో నిలిచి పోయారు,ఈ లాంటి ఒక గొప్ప వ్యక్తి రాజంపేట పార్లమెంట్ కి అభ్యర్థి గా ఎన్నిక కావాలని ప్రజలు కోరుకుంటూనారు

# పోరుమామిళ్ల మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

– అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి యాసిన్ ఆర్థిక కార్యదర్శి శేషారెడ్డి

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం నూతన కమిటీని రాష్ట్రఉపాధ్యక్షులు శ్యాంసుందరరెడ్డి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల అధ్యక్షులు కె వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్ఎండి.యాసిన్,ఆర్థికకార్యదర్శికె.శేషారెడ్డిగౌరవఅధ్యక్షులు కె. సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులుకె.సీతారామిరెడ్డిపిఎస్‌విప్రసాద్, జి.తిరుపతిరెడ్డి బి.ఆదిశేషారెడ్డి కార్యదర్శులు ఆర్ . బాల య్య కె. రోశయ్య కె. ఉమ, జిల్లా కౌన్సిల్ ఏ గోపాల్ రెడ్డి. ఎం. నరసింహారెడ్డి ఎస్. వెంకటసుబ్బన్న పాల్గొన్నారు.





## దళిత బిడ్డను డాక్టర్ కలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: దళిత బిడ్డను డాక్టర్ కలను నెరవేస్తున్న మరోసారి శాసనసభ్యులు రాచమల్లు మానవత్వం చాటుకున్నారు. డాక్టర్ కావాలన్నా తన కోరికను కలను నెరవేరుస్తున్న ఎమ్మెల్యే రాచమల్లుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని వాత్సల్య శ్రీ. వివరాల్లోకి వెళితే నిరుపేద కుటుంబానికి చెందిన వాత్సల్య శ్రీ ఉన్నత చదువులు చదువుకోవాలనే కోరికతో రష్యాలోని ఒక ప్రముఖ యూనివర్సిటీ నందు ఎంబిబిఎస్ సీట్ సంపాదించి, పేదరికం, ఇటీవలే తండ్రి మరణించడంతో ఎంతో మందిని ఆదుకున్న ఎమ్మెల్యే రాచమల్లును సంప్రదిం చగా, సహృదయంతో స్పందించిన ఆయన వాత్సల్య శ్రీ రష్యాలో ఎంబిబిఎస్ చదువుటకు ఏ మేరకు ఖర్చు అవుతుందో అంతా తానే భరించి చదివిస్తానని, ఇందుకుగాను ఖర్చు అయ్యే 50 లక్షల రూపాయలు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ కుటుంబంలో ఒక్కరు చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని, అలాంటి సదుద్దేశంతోనే తాను వాత్సల్యశ్రీను రష్యాలో ఎంబిబిఎస్ చదివించను న్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు, వాత్సల్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేముల మేజర్ న్యూస్:** నేడు అనగా గురువారం మండలం లోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు వేముల మండల జే ఈ రమేష్ బుదవారం ఒకప్రకటనలో తెలిపారు. మబ్బుచింతలపల్లి సబ్ స్టేషన్ నుండి 11 కేవీ మబ్బుచింతలపల్లి ఫీడర్ మరియు యం తుమ్మలపల్లి ఫీడర్ కింద చెట్లు కొట్టు కార్యక్రమం ఉన్నందున ఉదయం 9:30 నుండి 11:30 వరకు సరఫరా నిలిపివేయబడును అని కావున ఈ ఫీడర్ కింద ఉన్న వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును కావున వినియోగదారుల రైతులు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే సుధా

**కలసపాడు, మేజర్న్యూస్:**మండలంలోని ఎగువ రామాపురం గ్రామపంచాయతీలోని గడప గడప మన ప్రభుత్వం ప్రోగ్రాంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలనే భావంతో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాల మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ సుధా పేర్కొన్నారు. గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో కలసపాడు మండలం, ఎగువ రామాపురం పంచాయతీ. తదితర ప్రాంతాలలో స్థానిక వైఎస్ఆర్సిపి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామాలలో పర్యటించి పేద ప్రజలకు అందుతున్న నవరత్నాలలో సంక్షేమ పథకాలను ఆరా తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బి మండల అధికారులు కలసపాడు మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సగిలి సుదర్శనం, , కలసపాడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, మండల అధ్యక్షులు నిర్మల నారాయణ జడ్పిటిసి గురువు రెడ్డి జె ఎస్ సి మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి రాజుపాలెం సర్పంచి సుధా రామకృష్ణారెడ్డి కొత్తకోట సహకార సంఘ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి వైసిపి నాయకుడు షరీఫ్. నారాయణ బిఎల్ఓ బిజీ వేముల రవీంద్రారెడ్డి మధుసుదన్ రెడ్డి ఇనుముల అంకిరెడ్డి వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది, పంచాయతీ వాలంటీర్లు మండల అధికారులు వైసీపీ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తులకు అన్నదానం కోసం వంట సామాగ్రి వితరణ



అయ్యప్ప స్వాములకు నిత్యవసర సరుకులు అందిస్తున్న దాతలు శ్రీకాంత్, సురేష్

**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి నామాల గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మాల ధరించిన స్వాములకు నిత్య అన్నదానం కోసం లక్కిరెడ్డిపల్లి లోని శ్రీకాంత్ స్టూడియో బాలాజీ ఫ్యాన్సీ స్టోర్ దాతలు గోవిందు శ్రీకాంత్, గోవింద్ సురేష్ లు ఏడు ప్యాకెట్లు బియ్యం, నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి గురు స్వామి వెంకటేశ్వర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గంగరాజు, నాగేంద్రలు మాట్లాడుతూ మండలంలో కానీ ఇతర మండలాలలోని అయ్యప్ప స్వామి మాల ధారణ ధరించిన అయ్యప్ప భక్తులు మూడు పూటలా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప స్వాములు ప్రతిరోజు అన్నదానం లో పాల్గొనాలని వారు తెలిపారు. జనవరి నెల చివరి వరకు నిత్యం అన్నదానం ఉంటుందని ఇంటి వద్ద వసతిలేని అయ్యప్ప స్వాములు గుడి వద్ద పూజా కార్యక్రమాలు చేసుకోవచ్చన్నారు. అయ్యప్పస్వామిభక్తులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను అప్ప స్వాములకు అందజేశారు. ఈకార్యక్రమంలోకమిటీసభ్యులుసుధీర్ బాబు, వెంకట రామ రాజు, సామల నరసింహారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య సర్వీస్ సొసైటీ నూతన భవనం ప్రారంభోత్సవం

– సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యం – చైతన్య సర్వీస్ సొసైటీ చైర్మన్ ఆనందన్



**మదనపల్లె,మేజర్న్యూస్ :** చైతన్య సర్వీస్ సొసైటీ సేవలు స్థానిక సిటియం రోడ్డు దేవతా నగర్ నందు నూతన భవనంలో బుధవారం నుండి ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా ముత్తు ఇంగ్లీషు మీడియం పాఠశాల,అనాథాశ్రమం మరియు వృద్ధాశ్రమం దేవతా నగర్లోని 4వ లైన్ మొదటి భవనం నందు మెరుగైన సౌకర్యాలతో మార్చబడిందని చైతన్య సర్వీస్ సొసైటీ చైర్మన్ ఆనందన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చైతన్య సర్వీస్ సొసైటీ పురోభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్న దాతలకు శ్రేయోభిలాషలకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ప్రాంగణంలో మెరుగైన సౌకర్యాలతో పాఠశాల నిర్వహణకు సౌలభ్యంగా వుంటుందని సంతోషిస్తున్నామన్నారు. కొత్త భవనం లో పిల్లలకు మరియు వృద్ధులకు మీ ఆశీస్సులు కొనసాగించాలని,తద్వారా సంస్థ భవిష్యత్తు మార్గదర్శకంగా కొనసాగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు. సంస్థ సేవలను తాము దాతలు, శ్రేయోభిలాషులతో పంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా మదనపల్లె పెయింటర్స్ అసోసియేషన్ 50 వేల రూపాయలు విలువైన పెయింట్లను అందించి దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటిలాగే నిరంతర మద్దతు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రముఖులు హాజరై చైతన్య సర్వీస్ సొసైటీ సేవలను అభినందిస్తూ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో చైతన్య సర్వీస్ సొసైటీ కోశాధికారి గిరిజ మ్యాల్,ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ కవితా రాణి,డైరెక్టర్ కృష్ణ చరణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ జివిఎస్ బాబు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శ్రీభగవాన్ సత్యసాయి బాబా జయంతి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** శ్రీభగవాన్ సత్యసాయిబాబా జయంతి వేడుకలు నేడు అనగా (గురువారం) మదనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీసత్య సాయి సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగాబుధవారంవారుమాట్లాడుతూ ఇందులో భాగంగా ఓంకారం, సుప్రభాతం,నగర కీర్తన,పతాక ఆవిష్కరణ,శ్రీసత్యసాయి సహస్రనామార్చన, స్వామివారి చిత్రపటం ఊరేగింపు,నారాయణ సేవ, మహిళలకు చీరలు పురుషులకు పంచే,షర్టులు,భజన కార్యక్రమం,ముఖ్య అతిథులచే ఆధ్యాత్మికప్రసంగం,స్వామివారిఉయ్యాలోత్సవం,మహామంగళహారతి ,ప్రసాదవియోగంతదితరకార్యక్రమాలుఅత్యంత వైభవంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కావునపట్టణప్రజలుఈకార్యక్రమానికితరలివచ్చి తీర్థప్రసాదాలుస్వీకరించి,స్వామివారికృపకుపాత్రులుకావాలనివారు పిలుపునిచ్చారు.

## అనకాపల్లెలో రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కార్యవర్గ సమావేశం

– హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం బుధవారం విశాఖపట్నం జిల్లా,అనకాపల్లెలో రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,రాష్ట్ర సెక్రటరీ జనరల్ రామ చంద్రరావు,కోశాధికారి మదన్ మోహన్ రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ హజరయ్యారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లె జిల్లా అధ్యక్షులు గౌరీపతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ట్రిబ్యునల్ కమిటిలు ఏర్పాటు చేశారా,లేదా అనే విషయాలతోపాటు అన్ని జిల్లాల వారి విషయాలు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి కమిటి,జల్లా స్థాయి,యూనిట్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ గత సమావేశము మినిట్స్ ను చదివి వినిపించడంజరిగింది. అనంతరంరాష్ట్ర ఉపాధ్యక్షులు ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు అన్ని సక్రమంగా అమలు చేస్తున్నా మని చెప్పారు. అలాగే శంకర రెడ్డి సమస్యను రాష్ట్ర అధ్యక్షుని దృష్టికి తీసు కెళ్ళారు. శంకర రెడ్డి వయసు (68). అతడు కుమా రుడు బాల చంద్రరెడ్డిని బాగా చదివించి సాఫ్ట్వేర్ ఇం జనీర్గాచేశారు. కానిఅతడు తల్లితండ్రులను పోషిం చలేదు. 2007చట్టము ప్రకారము మదన పల్లెకు పిలిపించినెలకు7 వేలు తల్లిదండ్రుల పోషణకు ఇవ్వా లనిచెప్పారని, అయినా కానీవాళ్ళ అబ్బాయి ఇవ్వ లేదనిరాష్ట్ర అధ్యక్షులుదృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

## రెడ్డివారిపల్లె అంత్యక్రియలులో పాల్గొన్న పంతగాని



**రైల్వేకోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని రెడ్డి వారిపల్లెలో నిన్నటి దినం బ్లాందినమ్మఅనేమహిళ అకస్మాత్తుగామృతి చెందిన విషయం తెలుసు కున్న, రైల్వే కోడూరు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్య క్షులు పంతగాని నరసింహ ప్రసాద్ ఘనంగా పూలమాలతోనివాళులు అర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ బ్లాం దినమ్మ అందరితో మమేకమై వుండేదని, ఆమె మృతి అత్యంత బాధా కరమైన విషయమని, ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్నితెలిపారు. ఆయన వెంట దళిత నాయకులు కూని చంద్రయ్య, బీసీనాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, హరి వున్నారు..

## క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార పదార్థాల పంపిణీ

### -డాక్టర్ ఎం.వి సునీల్ కుమార్..



**కమలాపురం మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి టీ.బి. ముక్త భారత్ అభియాన్ లో భాగంగా పవర్ గ్రిడ్ వారి సహకారంతో క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్స్ ను కమలాపురం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎం వి సునీల్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని, మానసికంగా కృంగి పోకుండా, పూర్తి చికిత్సకాలం మందులను వాడుకుంటూ, సరైన పోషకాహారములను భుజిస్తూ ఉండాలని అవసరమైతే మానసిక ప్రశాంతతకు ధ్యానం లాంటివి అలవాటు చేసుకోవాలన్నారు.,వ్యాధి గ్రస్థుని ఎంగిలి తుంపర్ల, దగ్గు, జలుబు ద్వారా గాలి నుండిఇతరులకు సంభవిస్తుందన్నారు. అందువల్ల విధిగా మాస్క్ పెట్టుకోవటం అలవాటుగా చేసుకొని, బాగా గాలి వెలుతురూ ఉండే ఇండ్లలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.సి. వైద్యులు, ఎన్. టి. ఈ.పి. సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కె సునీల్ కుమార్, లాబ్ టెక్నీషియన్ లలిత తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జానపద నృత్య కోలాటాలు ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగ కరం...



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు రాయలసీమ అంటనే జానపద కళలకు పుట్టినిల్లు ఈ ప్రాంతవాసులు తమ పనులు ముగించుకొని సాయంకాల వేళలో విరామం కోసం రైతు బిడ్డ వారి గ్రామ దేవాలయాల. వద్ద గుమికుడి భజన కోలాటములతో నిత్యం ఆనందింప చేస్తూ ఉండేవారు. అలాంటి జానపద కోలాటాలలో కలసపాడు మండలంలోని హృదయ పేట గ్రామానికి చెందిన సగిలి. భజన పుల్లయ్య ఓ ఆణిముత్యం, ఆయన ఈ రాష్ట్రానికే కాకుండా దేశ దేశాలు తిరిగి విదేశాలకు వెళ్లి రాయలసీమ జానపద సంస్కృతిని కళ్ళకు కట్టినట్టు చూపించిన ఘనత వీరికి దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెండ్లి మరి గ్రామంలో జరిగిన శ్రీ కోదండరామ స్వామి కోలాట బృందం వారి సరస్వతి, గజ్జ పూజ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు మానసిక ఉల్లాసం కోసం భజనలు కోలాటాలు నేర్చుకొని వారి శరీర ఆరోగ్య పరిస్థితిని కూడా మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు. ఈ భజన కోలాటాల ద్వారా మనసు ప్రశాంతత కలిగి ఉంటుందని తెలిపారు. అనంతరం వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ కమిటీ పెద్దలు శ్రీ రామిరెడ్డి వెంకట్రామిరెడ్డి రోసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి రామలక్ష్మి రెడ్డి , వెంకటసుబ్బయ్య రామసుబ్బారెడ్డి, సుబ్బయ్య, మరియు గ్రామ యువకులు పెద్దలు మహిళలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అంకన్న గురువు రెడ్డి, ఎంపీపీ నారాయణ, జేఏసీ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సుధా రామకృష్ణారెడ్డి, సర్పంచ్ రవణమ్మ, రామ సుబ్బారెడ్డి అయ్యప్ప స్వాములు, మహిళా కోలాట భక్తులు, పాల్గొన్నారు.





## ఆంధ్రప్రదేశ్‌కి మళ్ళీ జగనన్నే ఎంతో అవసరం : కన్వీనర్, జెడ్పీటీసీ

**వేముల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ ముఖ్యమంత్రి గ జగనన్నే రావాలి అని ఆయన అవసరం ఎంతో ఉంది అని వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,పిసిబి డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి,సొసైటీ అధ్యక్షులు పెరం గంగిరెడ్డి,గొల్లల గూడూరు సర్పంచ్ లక్ష్మీదేవి, పెండ్లురు సర్పంచ్ నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి,పేర్ణపడు సర్పంచ్ చంద్ర ఓబుల్ రెడ్డీ ,నాయకులు ఈసీ మహేశ్వర్ రెడ్డి,ఎక్స్ సర్పంచ్ దుంపల రమణారెడ్డి, పి ఎ రమణ రెడ్డిఅన్నారు.వేముల మండలం లోని స్థానిక గొల్లల గూడూరు సచివాలయం ప్రాంగణం వద్ద బుదవారం మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం ను వేముల మండలం ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డీ అధ్వర్యంలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు, ఈ కార్యక్రమం కివేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, పిసిబి డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి,సొసైటీ అధ్యక్షులు పెరం గంగిరెడ్డి,గొల్లల గూడూరు సర్పంచ్ లక్ష్మీదేవి, పెండ్లురు సర్పంచ్ నాగేళ్ల మహేశ్వర్ రెడ్డి,పేర్ణపడు సర్పంచ్ చంద్ర ఓబుల్ రెడ్డీ ,నాయకులు ఈసీ మహేశ్వర్ రెడ్డి,ఎక్స్ సర్పంచ్ దుంపల రమణారెడ్డి, పి ఎ రమణ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం,అలాగే మన వేముల మండలం మరింత అభివద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గొల్లల గూడూరు గ్రామ సచివాలయ పరిధిలో నగదు బదిలీ ద్వారా రూ.30కోట్ల అన్ని రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ముందుగా సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను వారు ఆవిష్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వలంటీర్లు ప్రభుత్వ లబ్ధిని వివరించాలని సూచించారు.అలాగే గొల్లల గూడూరు గ్రామ సచివాలయం కి చెందిన వాలంటర్లకు వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ డివైస్ ను జెడ్పీటీసీ సొంత డబ్బులతో అందజేశారు.అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం వలంటీర్లకు వారికి సంబంధించిన కుటుంబాల వివరాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డీ,చంద్ర, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులకు కృషి చేస్తా

### -వల్లూరు నూతన ఎంపీడీవో జయశ్రీ..



**వల్లూరు మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని వల్లూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి జయ శ్రీ అన్నారు, బుధవారం ఆమె ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం తాగునీరు కు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించి ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తానని తెలిపారు, జయ శ్రీ గ్రూప్ -1అధికారిగా ఉత్తీర్ణత సాధించి నేరుగా వల్లూరు మండలానికి ఎంపిడిఓ గా నియమితులయ్యారు.